



అంపాపురం డ్రైవింగ్ కళాశాలలో టెస్ట్ ట్రాక్‌లు

మల్లవల్లికి మళ్లీ కళ

వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపుల పునరుద్ధరణ

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన పారిశ్రామిక సంస్థల భూ కేటాయింపులను ఏపీఐఐసీ అధికారులు పునరుద్ధరించారు. మల్లవల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్న పేరుతో వారికి సమయం కూడా ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం భూ కేటాయింపులను రద్దు చేసింది. ఒకటి కాదు.. రెండు కాదు.. మొత్తంగా 371 పారిశ్రామిక సంస్థల భూ కేటాయింపులను రద్దు చేసేసింది. పారిశ్రామికవేత్తల విజ్ఞప్తి మేరకు కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మరో అవకాశం ఇస్తూ భూముల పునరుద్ధరణ చేపట్టింది. దీంతో మల్లవల్లికి మళ్లీ పరిశ్రమలు రానున్నాయి.



మల్లవల్లి పారిశ్రామికవాడ ముఖద్వారం



మల్లవల్లి ఫుడ్ పార్క్

- మొత్తం 371 పారిశ్రామిక సంస్థలకు మళ్లీ భూ కేటాయింపులు
- ఈ -మెయిల్ ద్వారా ఆయా పారిశ్రామిక సంస్థలకు ఏపీఐఐసీ సందేశాలు
- 6 నెలల్లో ప్లాంట్ల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి
- రెండేళ్లలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకపోతే కేటాయింపులు రద్దు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సీఆర్‌డీఏ పరిధిలో కృష్ణాజిల్లా మల్లవల్లిలో 1200 ఎకరాల రెవెన్యూ ఫారెస్ట్ భూములను సేకరించి మోడల్ ఇండస్ట్రియల్ కారిడార్, మెగా ఫుడ్‌పార్క్‌లను ఏర్పాటు చేసింది. కొండను చదును చేసి ప్లాట్లుగా వర్గీకరించి, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టింది. అప్పట్లో అసోసియేషన్లుగా ముందుకు వచ్చిన వారికి అప్పటి టీడీపీ ప్రభుత్వం భూ కేటాయింపులు జరిపింది. ఇలా భూ కేటాయింపులు పొందిన వారిలో కొన్ని పారిశ్రామిక సంస్థలకు ఏపీఐఐసీతో సమస్యలు ఉన్నాయి. అప్పట్లో అసోసియేషన్ల తరఫున డిమాండ్ చేసినంతగా భూ కేటాయింపులను జరపలేదన్న అంశం నడిచింది.

మల్లవల్లి విస్తరణ దిశగా అడుగులు

మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌ను విస్తరించే దిశగా అడుగులు పడుతున్నాయి. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రతిపాదన మేరకు మరో 400 ఎకరాల రెవెన్యూ, ఫారెస్టు భూములను సేకరించాలని నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి తగిన ఫండ్స్ కోసం ఏపీఐఐసీ అధికారులు ఎదురుచూస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే మల్లవల్లి విస్తరణకు శ్రీకారం చుట్టనున్నారు.

వైసీపీ ప్రభుత్వం రాగానే విజిలెన్స్ విచారణ

తమ యూనిట్ల ఏర్పాటుకు తగినట్టుగా భూ కేటాయింపులు లేవన్న కారణంతో అప్పటి ఉమ్మడి కృష్ణాజిల్లా యంత్రాంగంతో సంప్రదింపులు చేస్తూ వస్తున్నాయి. ఈ దశలో ఎన్నికలు జరిగి.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చీ రాగానే వైసీపీ ప్రభుత్వం వారి సమస్యలేమిటో పరిష్కరించాల్సింది పోయి.. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులు కాబట్టి ఏదో జరిగిపోయిందన్న ఉద్దేశ్యంతో విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ విచారణలో మొత్తం 371 సంస్థలు పారిశ్రామిక యూనిట్ల పనులను ప్రారంభించలేదని నివేదిక ఇవ్వటంతో ఆ తర్వాత దశలో వరుసగా పారిశ్రామిక సంస్థలకు నోటీసులు ఇస్తూ భూ కేటాయింపులను రద్దు చేస్తూ

మిగతా 6లో..

కోర్టును ఆశ్రయించిన పారిశ్రామికవేత్తలు

తమ భూ కేటాయింపులు ఉన్న పళంగా రద్దు చేయటం, అకస్మాత్తుగా అందనంత ధరలను పెంచేయటం పట్ల కొంతమంది పారిశ్రామికవేత్తలు అప్పట్లో కోర్టును ఆశ్రయించారు. దాదాపు ఐదేళ్లుగా భూ కేటాయింపులు రద్దు అయిన వారు.. భూ ధరలను అమాంతం పెంచటంతో బాధితులుగా మారినవారు పోరాటం చేస్తూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దీంతో పాత విధానంలోనే భూముల ధరలను నిర్ణయిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే సందర్భంలో భూ కేటాయింపులు రద్దు అయిన వారు కూడా తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి మరో అవకాశం ఇవ్వాలని భావించింది.

ఇక ప్రైవేటుగా.. డ్రైవింగ్ లైసెన్సుల జారీ!

కేడీఎల్‌వోఏ అంపాపురం డ్రైవింగ్ కళాశాలకు అరుదైన గుర్తింపు



- కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో దక్కిన స్థానం
- ప్రస్తుతం ఇక్కడ హెవీ వెహికల్ డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్న సంస్థ
- శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఇక నేరుగా డ్రైవింగ్ లైసెన్సు జారీ అధికారం
- కార్లు, ద్విచక్రవాహనాలకు కూడా ఇక్కడే లైసెన్సులు జారీ.. శిక్షణ తప్పనిసరి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): రాష్ట్రంలోనే మొదటి సారిగా కృష్ణాజిల్లా అంపాపురంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతృత్వంలో నిర్వహించే 'మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్' ప్రైవేటు కేటగిరీలో లైసెన్సుల జారీ చేసే కేంద్రంగా ఎంపికైంది. దేశ వ్యాప్తంగా ప్రైవేటుగా కూడా లైసెన్సుల జారీకి అనుమతులు ఇవ్వటంతో మన దగ్గర నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ (ఎన్‌జీవో)గా గత పాతికేళ్లుగా ఎందరినో నాణ్యమైన డ్రైవర్లుగా తీర్చిదిద్దుతున్న కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు (కేడీఎల్‌వోఏ)కు ఈ అరుదైన అవకాశం దక్కింది. అంపాపురంలోని మోడల్ డ్రైవింగ్

మిగతా 6లో..

అమల్లోకి వచ్చిన విధానం

ప్రైవేటు సంస్థ ద్వారా లైసెన్సుల జారీ విధానం ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇప్పటికే అమల్లోకి వచ్చింది. అంపాపురంలోని మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో హెవీ వెహికల్ డ్రైవర్లకు సంబంధించిన మొదటి బ్యాచ్ శిక్షణ ప్రారంభమైంది. వీరంతా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని సర్టిఫికెట్లను సాధిస్తే.. రవాణా శాఖ నుంచి పర్మినెంట్ హెవీ వెహికల్ లైసెన్సులు జారీ అవుతాయి.

మట్టిదందాను అడ్డుకోండి

కలెక్టర్‌కు గూడూరు, మచిలీపట్నం మండలాల ప్రజల ఫిర్యాదు

- గూడూరులో ఆలయ భూముల నుంచి అక్రమంగా తవ్వకాలు
- మచిలీపట్నం మండలం పెదయాదరలో యథేచ్ఛగా తరలింపు
- పెదపట్నంలో అసైన్డ్ భూముల్లో అక్రమంగా చెరువుల తవ్వకాలు
- ఆ వైపునకు వెళ్లవద్దని తాలూకా పోలీసులతో గ్రామస్థులకు బెదిరింపులు!



కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతున్న పెదయాదర గ్రామస్థులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలోని పలు ప్రాంతాల్లో జోరుగా మట్టిదందా సాగుతోందని, దీన్ని వెంటనే అడ్డుకోవాలని కోరుతూ మచిలీపట్నం, గూడూరు మండలాలకు చెందిన జనసేన నాయకులతో కలిసి స్థానికులు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక(మీకోసం) కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న మండల స్థాయి అధికారులకు దీనిపై పలుమార్లు ఫిర్యాదులు చేశామని, వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి, విచారణ చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దేవదాయశాఖ భూములను తవ్వేస్తున్నారు

గూడూరు మండలం గూడూరులోని వెంకన్న పేరంటాలు గుడికి చెందిన 6.51 ఎకరాల భూమి ఉందని, ఈ భూమిని లీజుకు తీసుకున్న వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా 300 ట్రక్కులకు పైగా మట్టిని తవ్వి వారం రోజులుగా విక్రయించేస్తున్నాడని గూడూరు మండల జనసేన జనరల్ సెక్రటరీ బత్తిన హరిరామ్, జనసేన కార్యకర్తలు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. లీజు గడువు కూడా ముగిసిందని తెలిపారు. ఈ విషయంపై ఆలయ ఈవోకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా కావాలని కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వారం రోజులుగా మట్టిని తవ్వేసి విక్రయిస్తున్న వ్యక్తికే ఆలయ భూములను రూ.1.12లక్షలకు లీజుకు ఇటీవల మళ్లీ ఇచ్చారని జనసేన నాయకులు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గూడూరు మండలం కంకటావ గ్రామంలో ఉమామహేశ్వర వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన భూముల్లో మట్టితవ్వేసి విక్రయించారని, ఈ అంశంపైన ఫిర్యాదు చేస్తే, ఆలయ ఈవో పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ మట్టి తవ్వకాల అంశంపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేయించాలని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పెదయాదరలో యథేచ్ఛగా మట్టి తరలింపు

మచిలీపట్నం సౌత్ మండలం పెదయాదర గ్రామపంచాయతీ శివారు చినయాదర గ్రామంలో ఆర్ఎస్ నెంబరు 18లో 4.03 ఎకరాల్లో తుమ్మాచెరువు ఉందని, ఈ చెరువులో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా, పంచాయతీ తీర్మానం

మిగతా 6లో..

రైతులకు అండగా నిలుస్తాం

- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- ఘంటసాల మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

8

మసులా..మస్త్ జోష్!

- 5, 6, 7, 8 తేదీల్లో మంగినపూడిలో బీచ్ ఫెస్టివల్

6



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ

తిరువూరు మున్సిపాల్టీ టీడీపీ కైవసం

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కొలికపోగు నిర్మల ఎన్నిక

- వైసీపీ అభ్యర్థి ప్రసాద్‌పై 2 ఓట్ల తేడాతో గెలుపు
- ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కొలికపూడి



కొలికపోగు నిర్మలకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్డీవో మాధురి

తిరువూరు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తిరువూరు మున్సిపాల్టీని టీడీపీ కైవశం చేసుకుంది. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగింది. చైర్‌పర్సన్‌గా టీడీపీ బలపర్చిన 1వ వార్డు కౌన్సిలర్ కొలికపోగు నిర్మల వైసీపీ అభ్యర్థిపై రెండు ఓట్ల తేడాతో గెలుపొందారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన చైర్‌పర్సన్ ఉప ఎన్నికల

మిగతా 6లో..

బాబూ.. 'చిట్టీ'..!

- నిర్వాహకులకు, ఖాతాదారులకూ పోలీసుల ఆహ్వానాలు
- స్టేషన్లలోనే కౌన్సెలింగ్
- నిర్వాహకుల 'లెక్కలు' చూసే అవకాశం

8



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టర్ బాలాజీ ▸ గుడివాడలో 7వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం



గుడివాడలో యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

6

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా..

» జేసీగా ఇలక్కియా బాధ్యతల స్వీకారం



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న జేసీ

కలెక్టరేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషిచేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా అన్నారు. సోమవారం జేసీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, శూన్య పేదరికంతో పాటు స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్టు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జేసీకి విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్వో ఎ.పాపారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆవరణలో మొక్క నాటుతున్న కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్‌లో ధన్వంతరీ వనం

» ఔషధ మొక్కలపై అవగాహన కల్పిద్దాం : కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ఔషధ మొక్కల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మిద్దె తోటల్లో ఔషధ మొక్కలు పెంచేలా ప్రోత్సహించాలని, ఈ బృహత్తర కార్యక్రమంలో అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వన్ ఎర్త్-వన్ లైఫ్ (టెర్రస్ గార్డెన్ గ్రూప్) సహకారంతో ఏర్పాటు చేసిన ధన్వంతరి వనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అక్కల కర్ర, నల్ల ఉమ్మెత్త, నేపాలం, చిత్రమూలం, తాని తదితర ఔషధ గుణాలు కలిగిన 40 రకాల మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సేంద్రీయ పద్ధతులు ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో ఇప్పటికే ప్రకృతి వ్యవసాయంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడే ఔషధ మొక్కలపైనా అవగాహన కల్పించి, ఇంటిలోనే పెంచుకొనేలా ప్రోత్సహించడంలో సమిష్టి కృషి అవసరమన్నారు. మిద్దె తోటల పెంపకాన్ని ఓ ఉద్యమంలా తీసుకెళ్లేందుకు వన్ ఎర్త్-వన్ లైఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వన్ ఎర్త్-వన్ లైఫ్ ప్రతినిధులు ఏలూరి లీలాకుమారి, మద్దిరాల కమలాకర్, విజయకుమార్ వెలగ, పాలడుగు సురేష్ తదితరులతో పాటు పీసీబీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పి.శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా నుంచి 117 అర్జీలు

కలెక్టరేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 117 అర్జీలు వచ్చాయని, వాటిని సత్వరం పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఎస్.ఇలక్కియ, డీఆర్డీఏ పీడీ ఎఎన్‌వీ నాంచరరావు, గ్రామ, వార్డు, సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 117 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని గడువులోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

అర్జీలను పెండింగ్ పెట్టవద్దు

మచిలీపట్నం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని, అర్జీదారుల నుంచి ప్రతికూల స్పందన రాకుండా చూసుకోవాలని డీఆర్వో కె.చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రజలనుంచి 151 అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 23,456అర్జీలు రాగా, 21,693అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఇంకా 1,763అర్జీలు పెండింగ్‌లో ఉన్నట్లు డీఆర్వో తెలిపారు. కూచిపూడిలో ఈనెల 6న జరిగే యోగాంధ్రా కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. ఆర్డీవో కె.స్వాతి, సర్వశిక్ష పీడీ కుముదిని, కేఆర్‌సీసీ డిప్యూటీకలెక్టర్ శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం : ఎస్పీ

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను ఎస్పీ ఆర్. గంగాధరరావు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోనులో ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో పెద్ద సంఖ్యలో బాధితులు వినతిపత్రాలు సమర్పించేందుకు వచ్చారు.

జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం



మచిలీపట్నం టౌన్ : జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సోమవారం పునఃప్రారంభమయ్యాయి. వీటితో పాటు ప్రైవేటు కళాశాలలు కూడా ముందస్తుగా ప్రారంభించారు. ఏటా జూన్ 17న ప్రారంభించే కళాశాలలు ఈ విద్యాసంవత్సరం జూన్ 2నే ప్రారంభించారు. కృష్ణాజిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు మొత్తం 130వరకు ఉన్నాయి. కాగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్టు ఇంటర్ జిల్లా అధికారి సాల్మన్‌రాజు తెలిపారు. సోమవారం మచిలీపట్నం లేడీయాంప్తిల్ కళాశాలతో పాటు పామర్రు, మొవ్వ, అవనిగడ్డ, ఆకునూరు, పెడన, బంటుమిల్లి, రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 480 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారని సాల్మన్ రాజు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచితంగా విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటు యూనిఫాం అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

మసులా.. మస్త్ జోష్!

» వినోద కార్యక్రమాలకు సిద్ధమవుతున్న మంగినపూడి బీచ్

» యువత, పిల్లల కోసం క్రీడలు.. ప్రత్యేక ఆకర్షణగా కనోయింగ్

» ఆహార ప్రియుల కోసం సీ ఫుడ్ స్టాల్స్

5, 6, 7, 8 తేదీల్లో బీచ్ ఫెస్టివల్





(విజయవాడ, ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం మంగినపూడి బీచ్ 'మసులా' ఫెస్టివల్‌కు సిద్ధమవుతోంది. భారత్‌లో బ్రిటీషు వారు మొదటగా కాలుమోపిన ప్రాంతం ఇది. అప్పట్లో ఈ ప్రాంతాన్ని మాసులీపట్నంగా పిలిచేవారు. ప్రస్తుతం మచిలీపట్నంగా పిలవబడుతున్న ఈ ప్రాంతానికి కృష్ణాజిల్లాలో ప్రధాన వాణిజ్య ఓడరేవుగా పేరుంది. మంగినపూడి బీచ్‌లో పండగ వాతావరణాన్ని సంతరించుకునేలా జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. నాలుగు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. రక రకాల స్టాల్స్, ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలతో పర్యాటకులను ఆకట్టుకునేలా మంగినపూడిని ముస్తాబు చేస్తున్నారు. 'మసులా' బీచ్‌ను పర్యాటంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టింది. దీనిలో భాగంగానే 2018లో బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించింది. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక బీచ్ ఫెస్టివల్‌ను గాలికొదిలేయడంతో మంగినపూడి బీచ్ అభివృద్ధి మరుగున పడిపోయింది. తిరిగి టీడీపీ అధికారంలోకి రావడంతో బీచ్‌ను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటోంది.

పిల్లలు, యువత కోసం ప్రత్యేక క్రీడలు

బీచ్ ఫెస్టివల్‌లో యువత, ముఖ్యంగా చిన్న పిల్లలను ఆకట్టుకోవడానికి ప్రత్యేక క్రీడల నిర్వహణకు సన్నాహకాలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే యువత కోసం బీచ్ కబడ్డీ పోటీలకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. పిల్లల వినోదానికి సంబంధించిన ఆటల పోటీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ముఖ్యంగా కనోయింగ్ (సముద్ర అలలపై పడవ నడపడం) ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

నోరూరించే రుచులతో ఫుడ్ స్టాల్స్

బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా వివిధ రకాల ఫుడ్‌స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పర్యాటకుల కోసం కొత్తరకాల వంటలతో పాటు సీ ఫుడ్స్ స్టాల్స్ ఏర్పాట్లు ఇప్పటికే జోరందుకున్నాయి. దీనికోసం ప్రత్యేకంగా ఫుడ్‌జోన్‌ను ఏర్పాటుచేస్తున్నారు.

వినూత్న ఆవిష్కరణలకు కేంద్రం

» జాతీయస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు

» నేడు సినీ కళాకారులతో ప్రదర్శన

» పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : వినూత్న ఆవిష్కరణలకు కేంద్రంగా 'మసులా' బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్‌రావులతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీచ్ ఫెస్టివల్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. తొలిసారిగా సీకయాకింగ్ నిర్వహిస్తున్నామన్నారు. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో గేట్ వే ఆఫ్ అమరావతిని, 100 అడుగుల స్తంభంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తారన్నారు. తర్వాత మూడు రోజుల పాటు సాయంత్రం తెలుగు సినీ కళాకారులతో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఫెస్టివల్ నిర్వహణకు అధికారులు, నగర ప్రముఖులతో ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం ఉదయం కోనేరుసెంటర్ నుంచి జరగనున్న 2 కె రన్ లో 'భైరవ' చిత్ర యూనిట్ నారా రోహిత్, బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్ తదితరులు పాల్గొంటారన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, 'మసుల' బీచ్‌ఫెస్టివల్‌కు వచ్చే సందర్శకులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఎస్పీ ఆర్.గంగాధరరావు మాట్లాడుతూ, బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే పర్యాటకుల వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయండి

» బీచ్‌ను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ



మంగినపూడి బీచ్‌ను సందర్శించిన కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్

మచిలీపట్నం టౌన్ , జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మసులా ఫెస్టివల్‌కు లక్షలాది యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున బీచ్ వద్ద ఏ విధమైన ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్‌లు అధికారులకు ఆదేశించారు. ఆదివారం రాత్రి కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్‌లు మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. 50 పడవలు, 100 మంది గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో స్వాతి, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

» కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ



యోగాసనాలు వేస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం జరుగుతుందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. యోగాంధ్ర-2025లో భాగంగా సోమవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో లారీ, ఆటోడ్రైవర్స్ అసోసియేషన్, బ్యాంకర్లు, సహకార సంస్థలకు చెందిన 7వేల మందితో యోగా కార్యక్రమం చేపట్టారు. స్టేడియం వేదికగా యోగా శిక్షకులు పోతన శాస్త్రి ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి యోగాను ప్రతిఒక్కరి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో ప్రభుత్వం నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో యోగా శిక్షకులను ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ, అత్యంత పురాతనమైన యోగా మన పూర్వీకులు యిచ్చిన గొప్ప వరమన్నారు. ప్రతిరోజు కొద్దిపాటి సమయాన్ని కేటాయించి యోగా జీవన విధానంలో భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రజలందరు యోగా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెఆర్‌సిపి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, లారీ, ఆటోడ్రైవర్లు, బ్యాంకర్లు, సహకార సంస్థల సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

హెచ్‌ఎంల పోస్టింగ్‌పై కొనసాగుతున్న కసరత్తు

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లు సోమవారం కూడా వెబ్ ఆప్షన్‌లో కోరుకున్న పాఠశాలలను నమోదు చేసుకోలేకపోయారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2986 మంది స్కూల్ అసిస్టెంట్లు బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లు 1, 2 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంది. బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు జూన్ 7 నుంచి 10వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. ఉపాధ్యాయులు తమకు దగ్గరలో కోరుకున్న పాఠశాలలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది.

● స్కూల్ అసిస్టెంట్ల బదిలీల ప్రక్రియకు మోడల్ ప్రైమరీ పాఠశాలల హెచ్‌ఎం పోస్టుల భర్తీ ముడిపడి ఉంది. జిల్లాలో కొత్తగా 586 మోడల్ ప్రైమరీ పాఠశాలలను విద్యాశాఖాధికారులు ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో ఇప్పటికే 230 మంది స్కూల్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. వీరు కాకుండా మిగిలిన 356 మంది స్కూల్ అసిస్టెంట్లను మోడల్ స్కూల్స్‌లో నియమించవలసి ఉంది. ఈ నేపథ్యంలో బదిలీలకు దరఖాస్తు చేసుకున్న 2986 మంది స్కూల్ అసిస్టెంట్లలో 356 మంది తమకు దగ్గరలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలకు వెళ్లే అవకాశాలు ఏర్పడ్డాయి. ఇలా మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేసిన అనంతరం స్కూల్ అసిస్టెంట్ల వెబ్ ఆప్షన్లు ఇచ్చే మార్గం సుగమం అవుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం స్కూల్ అసిస్టెంట్లు వెబ్ ఆప్షన్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

● అర్హత, సీనియారిటీ ఉన్న సెకండరీ గ్రేడ్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు చేయనున్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయనున్నారు. జిల్లాలో 126 మంది స్కూల్ అసిస్టెంట్లకు ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించారు. ఇలా ఖాళీ అయిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయనున్నారు. ఇందుకు విద్యాశాఖాధికారులు సీనియారిటీ జాబితాలు తయారు చేయడంపై కసరత్తు చేస్తున్నారు.

● టీచర్ల పదోన్నతులు, బదిలీలు వారికి వచ్చిన పాయింట్ల ఆధారంగా సీనియారిటీ జాబితాలు రూపొందిస్తారు. అయితే టీచర్లకు కేటాయించిన పాయింట్లపై యుటీఎఫ్, ఏపిటిఎఫ్ నాయకులు కొన్ని అభ్యంతరాలు తెలియచేశారు. వాటిపై విద్యాశాఖాధికారులు కసరత్తు చేస్తున్నారు. దీని వల్ల సీనియారిటీ జాబితాలు ప్రకటించడంలో జాప్యం ఏర్పడింది. దీనిపై డీఈవో రామారావును వివరణ కోరగా ఉపాధ్యాయ సంఘాలు వినతిపత్రాలను స్వీకరించి పాయింట్లలో ఏమైనా తేడాలుంటే సరిచేస్తున్నామని, స్కూల్ అసిస్టెంట్లు ఒకటి రెండు రోజుల్లో వెబ్ ఆప్షన్లు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. తక్షణ కర్తవ్యంగా మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభించామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఆధారంగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ జరుగుతుందని డీఈవో రామారావు తెలిపారు.

ఇక ప్రైవేటుగా..

(5వ పేజీ తరువాయి)

ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో హెవీ వెహికల్ డ్రైవర్లకు మాత్రమే శిక్షణ ఇవ్వటం జరుగుతోంది. తాజా నిబంధనల ప్రకారం రెండున్నర నెలలు ఈ కేంద్రంలో శిక్షణ తీసుకున్న వారికి నేరుగా హెవీ వెహికల్ లైసెన్సులు జారీ చేస్తారు. ఆ సంస్థ ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా రవాణాశాఖ హెవీ వెహికల్ లైసెన్స్‌ను జారీచేస్తుంది. ఇక్కడ ద్విచక్ర వాహనాలు, కార్ల డ్రైవింగ్ నేర్చుకున్న వారికి కూడా రవాణా శాఖలో ఎలాంటి టెస్ట్‌లు నిర్వహించకుండా నేరుగా హెవీ వెహికల్ లైసెన్స్‌ను మంజూరు చేస్తుంది.

శిక్షణ తప్పనిసరి

ప్రైవేటు సంస్థల ద్వారా హెవీ వెహికల్ లైసెన్స్‌లు పొందాలంటే రెండున్నర నెలలు అంటే 10 వారాల పాటు నిరంతరాయ శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. అంపాపురంలోని మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో హెవీ వెహికల్ డ్రైవర్లకు ప్రస్తుతం నెల రోజుల శిక్షణ తర్వాత సర్టిఫికెట్లను ఇస్తున్నారు. ఇక మీదట ఇక్కడ కూడా 10 నెలల పాటు ట్రైనింగ్ ఇస్తారు. ఏదో రెండు, మూడు రోజుల పాటు వచ్చి సర్టిఫికెట్లు తీసుకుంటామంటే కుదరదు. పదహారు గంటల థియరీ క్లాసులు వినటంతో పాటు 22 గంటల ప్రాక్టికల్స్ ఉండాలి. ప్రతి రోజూ ఏ వాహనం మీద డ్రైవర్ ట్రైనింగ్ తీసుకుంటున్నాడు? ఇన్‌స్ట్రక్టర్ ఎవరు? ఎన్ని గంటల పాటు డ్రైవింగ్ చేశాడు? వంటివి ఆన్‌లైన్‌లో రికార్డు అవుతుంటాయి. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత స్థానికంగా నిర్వాహకులు టెస్ట్ పెడతారు. ఈ టెస్ట్‌లో పాస్ అయిన వారికి సర్టిఫికెట్లు ఇస్తారు. హెవీ వెహికల్ లైసెన్స్‌లు కలిగిన వారితో పాటు లైట్ మోటారు వెహికల్, ద్విచక్రవాహనాల డ్రైవింగ్ లైసెన్సుల జారీకి కూడా శిక్షణ ఇస్తారు.

ప్రైవేటు సంస్థలకూ అవకాశం

డ్రైవింగ్ శిక్షణ కల్పించాలనుకున్న ఇతర ప్రైవేటు సంస్థలకు కూడా కేంద్రం అనుమతులు ఇస్తుంది. ప్రస్తుతం అంపాపురంలో కేడీఎల్‌వోఏ నిర్వహిస్తున్న ఐటీడీఆర్‌సీ అయితే కనీసం 20 ఎకరాల విస్తీర్ణంతో పాటు ట్రాక్, అత్యాధునిక సిమ్యులేటర్లు, ఇన్‌స్ట్రక్టర్స్ కలిగి ఉండాలి. వీటికి కేంద్రం రూ.4 కోట్లు ఇస్తుంది. మరో రూ.2 కోట్లను కేడీఎల్‌వోఏ భరించింది. ఇవి కాకుండా రీజనల్ డ్రైవింగ్, ట్రైనింగ్ సెంటర్స్ (ఆర్‌డీటీసీ)లను ఇస్తారు. వీటికి కేంద్ర ప్రభుత్వం రూ.3.50 కోట్లు అందిస్తుంది. ఇవి కాకుండా డ్రైవింగ్, ట్రైనింగ్ సెంటర్స్ (డీటీసీ)లకు కూడా అనుమతినిస్తోంది. వీటికి రూ.2.50 కోట్ల నిధులను కేంద్రం అందిస్తుంది. కేవలం రెండెకరాలు ఉంటే సరిపోతుంది.

మల్లవల్లికి మళ్లీ కళ

(5వ పేజీ తరువాయి)

వచ్చింది. భూ కేటాయింపుల రద్దు సందర్భంలోనే.. అమాంతంగా భూముల ధరలను పెంచేయటం జరిగింది. పెంచిన భూముల ధరల ప్రకారం చెల్లింపులు జరిపితేనే తిరిగి భూముల రిజిస్ట్రేషన్ జరుగుతుందని తేల్చిచెప్పింది.

భూముల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం నిర్ణయం

కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంత మంది పారిశ్రామికవేత్తలకు భూకేటాయింపు లను రద్దు చేయటం జరిగిందో అంతమందికి పునరుద్ధరణ జరపాలని నిర్ణయించింది. ఏపీఐఐసీ అధికారులకు వచ్చిన ఆదేశాల మేరకు మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎవరికైతే భూ కేటాయింపులు రద్దు ఉత్తర్వులు ఇచ్చారో వారందరికీ భూ కేటాయింపులను పునరుద్ధరించినట్టుగా ఈ మెయిల్స్ పంపుతున్నారు. ఇలా జిల్లాలో మొత్తం 371 మందికి భూ కేటాయింపు పునరుద్ధరణ లేఖలను పంపటం జరిగింది. భూ కేటాయింపులు పునరుద్ధరించే క్రమంలో ఏపీఐఐసీ అధికారులు తగిన జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు. ఆరు నెలల్లో యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా నిర్దేశించారు. ఈ ఆరు నెలల్లో కనుక యూనిట్ల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోకపోతే మాత్రం దఫాలుగా నోటీసులు ఇవ్వటం జరుగుతుంది. అప్పటికీ కూడా ఏర్పాటు చేయకపోతే వాటి భూ కేటాయింపులను రద్దు చేయటం జరుగుతుంది.

మైలవరంలో ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఫోకస్

ఎన్టీఆర్ జిల్లాలో మైలవరం నియోజకవర్గం పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. మైలవరంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం యుద్ధ ప్రాతిపదికన 11 ఎకరాలను ఏపీఐఐసీ అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. ఈ భూములతో పాటుగా మరికొన్ని భూముల అన్వేషణ సాగిస్తున్నారు.

తిరువూరు మున్సిపాల్టీ టీడీపీ కైవసం

(5వ పేజీ తరువాయి)

ప్రక్రియలో టీడీపీ బలపర్చిన అభ్యర్థినిగా కొలికపోగు నిర్మల అభ్యర్థిత్వాన్ని 11వ వార్డు కౌన్సిలర్ కాకర్లమూడి సుందరకుమార్ ప్రతిపాదించగా, 14వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి శేఖర్‌బాబు బలపర్చారు. వైసీపీ అభ్యర్థిగా మోదుగు ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని 10వ వార్డు కౌన్సిలర్ తంగిరాల వెంకటరెడ్డి ప్రతిపాదించగా, 7వ వార్డు కౌన్సిలర్ పరసా శ్రీనివాసరావు (బీరువాల బాబు) బలపర్చారు. ఉప ఎన్నికలకు ఎక్స్ అఫిషియో మెంబర్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో పాటు టీడీపీ మద్దతుదారులు 11 మంది, వైసీపీ మద్దతుదారులు తొమ్మిది మంది హాజరయ్యారు. ఈ ఎన్నికలో నిర్మలకు 11 మంది కౌన్సిలర్లు చెయ్యెత్తి మద్దతు తెలపడంతో ఆమె గెలిచినట్లు ఎన్నికల అధికారిణి, ఆర్డీవో కె.మాధురి ప్రకటించారు. ఆమెతో చైర్‌పర్సన్‌గా ప్రమాణం చేయించారు. ఎన్నికల పరిశీలకుడు, డీఆర్‌వో నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు పాల్గొన్నారు.

మట్టి దందాను అడ్డుకోండి

(5వ పేజీ తరువాయి)

కూడా చేయకుండా గ్రామసర్పంచ్ మట్టిని తవ్వి విక్రయించేస్తున్నారని గ్రామస్తులు అధికారులకు అర్జీ అందజేశారు. ఈ చెరువులో నుంచి ఇప్పటి వరకు జేసీబీలతో 400 ట్రక్కులకుపైగా మట్టిని తవ్వి, ఒక్కో ట్రక్కు మట్టిని రూ.800 చొప్పున బయటి వ్యక్తులకు విక్రయించేశారని ఆరోపించారు. గతంలో ఈ చెరువులో గ్రామానికి చెందిన పేదలు ఉపాధి హామీ పనులు చేసేవారని, ఈ ఏడాది యంత్రాల ద్వారా మట్టిని తవ్వడంతో ఉపాధి పనులు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. చెరువులోని మట్టిని తవ్వడంతోపాటు, చెరువుగట్టును కూడా తొలగించారని పేర్కొన్నారు. ఇప్పుడు చెరువుగట్టు బలోపేతం పేరుతో పంచాయతీ నిధులను ఖర్చు చేసి బిల్లులు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మట్టి అక్రమంగా తవ్వి విక్రయించడంపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అసైన్డ్ భూముల్లో చెరువుల తవ్వకం

పెదపట్నం పంచాయతీలో సముద్రం పక్కనే ఉన్న అసైన్డ్‌భూముల్లో గత పది రోజులుగా రొయ్యల చెరువుల తవ్వకాల పనులు చేస్తున్నారు. గతంలో ఈ భూముల పక్కనే పేదలకు ఒక్కొక్కరికి 47 సెంట్ల చొప్పున పట్టాలు ఇచ్చారు. ఈ భూములకు సంబంధించి పట్టాదారులకు సరిహద్దులు చూపలేదు. ఈ భూముల పక్కనే 20 ఎకరాలకు పైగా అసైన్డ్ భూముల్లో రొయ్యల చెరువుల తవ్వకాలను ప్రారంభించారు. మంత్రి కొల్లు రవీంద్రకు గ్రామస్థులు ఈ విషయం తెలపగా, ఆయన అసైన్డ్ భూముల్లో చెరువులు తవ్వవద్దని చెప్పినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అయితే కొందరు పెద్దమనుషులపేరుతో సమావేశం ఏర్పాటు చేసి చెరువులు తవ్వాలని నిర్ణయం తీసుకుని చెరువుల తవ్వకం పనులను ప్రారంభించారు. రెవెన్యూ అధికారులు ఆ వైపునకు రాకుండా చర్యలు తీసుకున్నారు. చెరువులు తవ్వేవారు ఓ అడుగు ముందుకేసి గ్రామస్థుల్లో కొందరిని మచిలీపట్నం తాలూకా పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి పెదపట్నంలో తవ్వుతున్న చెరువుల వద్దకు వెళ్లి అడ్డుకున్నా, ఈ విషయం బయటకు వచ్చేలా వ్యవహరించినా కేసులు పెడతామని ఎస్ఐ స్థాయి అధికారితో బెదిరించడంతో గ్రామస్థులు మిన్నకుండిపోయారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓ ఎస్ఐ గ్రామస్థులకు వార్నింగ్ ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పెనమలూరు

● పెనమలూరు ● గన్నవరం

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 510

వైభవంగా భువనేశ్వరి కల్యాణం

గన్నవరం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పురుషోత్తపట్నం కొండపై ఉన్న భువనేశ్వరీ అమ్మవారి వార్షిక కల్యాణం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. ఆలయ అర్చకులు మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతిపూజ, మండపారాధన, మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. లక్ష్మీ గణపతి సహిత రుద్ర చండీహోమాలు, నీరాజన మంత్రపుష్పం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. రాత్రి అమ్మవారి శాంతి కల్యాణం కన్నుల పండుగగా జరిపారు. భక్తులు పాల్గొని విశేష పూజలు చేశారు.



సంపదకు చిల్లులు!

- చెత్త సంపద కేంద్రం పైకప్పునకు రంధ్రాలు
- వర్షం పడితే ఇబ్బందిగా మారిన వర్మీ కంపోస్టు తయారీ
- షెడ్డు మరమ్మతులు చేయాలంటున్న పంచాయతీ సిబ్బంది



బాపులపాడు చెత్త సంపద తయారీ కేంద్రం


చిల్లులు పడిన పైకప్పు

(హనుమాన్‌జంక్షన్ - ఆంధ్రజ్యోతి)

వ్యర్థాలతో సంపద సృష్టించే కార్యక్రమానికి బాపులపాడులో చిల్లులుపడుతున్నాయి. చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం షెడ్ వర్షానికి కారుతుండడంతో పంచాయతీ సిబ్బందికి వర్మీ కంపోస్టు తయారు చేయడం సవాల్‌గా మారింది. గ్రామంలో సేకరించిన తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారు. గత రెండు నెలల కిందట జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు రైల్వేస్టేషన్ సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీ ప్రక్రియను చేపట్టారు. వర్మీ కంపోస్టు తయారీ పుంజుకుంటున్న దశలో అకాల వర్షాలు కారణంగా వర్మీ ఎరువు తయారీకి ఇబ్బంది ఎదురవుతోంది. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో ఇనుప రేకులతో నిర్మించిన షెడ్డు పైకప్పు రంధ్రాలు పడి శిథిలావస్థకు చేరి కారుతోంది. వర్షం నీరు నేరుగా వర్థాలు నిల్వ బెట్టిన తొట్టిలోకి చేరడంతో ప్రక్రియలో ఉన్న వర్మీ ఎరువు తడిసి పాడైపోయే స్థితి ఎదురవుతోంది. తడి పొడి వాతావరణంలో వానపాములు కుళ్లిన వ్యర్థాన్ని అనుకున్న సమయంలో ఎరువుగా మార్చగలవు. తొట్టెల్లో నీరుండడంతో ఇబ్బందిగా మారింది. నీరు పడకుండా తొట్టెలపై ప్లాస్టిక్ పరదాలు కప్పి ఎరువును తయారు చేయడానికి పంచాయతీ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే దాదాపు అర టన్ను వరకు వర్మీ కంపోస్టు ఉత్పత్తి చేసి మండలంలోనే ముందంజలో ఉంది. వర్షాకాలం ఆసన్నమవ్వడంతో షెడ్డు శిథిలావస్థకు చేరడంతో వానపాములతో సంపద సృష్టించే కార్యక్రమానికి ఫుల్‌స్టాప్‌పడే అవకాశం ఉన్నట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది వ్యక్తం చేస్తున్నారు. షెడ్ మరమ్మతు చేస్తే తప్ప వర్మీ కంపోస్టు తయారు చేయడం సాధ్యం కాదని అధికారులు కూడా అభిప్రాయపడుతున్నారు.


వర్షం నీరు పడకుండా తొట్టెలపై వేసిన ప్లాస్టిక్ పరదాలు



వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

ఉంగుటూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : చాగంటిపాడు విశ్వేశ్వరస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం విఘ్నేశ్వర పూజ, యంత్రప్రతిష్ఠ చేసిన అనంతరం 7.35ని.లకు ఆగమ పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. హోమక్రతువుల్లో ఆలయ కమిటీ పెద్దలు పిరాటి అనిల్‌బాబు వెంకటలక్ష్మి, అప్పికట్ల వెంకటరామారావు, రేవతి దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ అప్పికట్ల లక్ష్మీఅనూష, జనసేన మండల ప్రెసిడెంట్ బర్మా భువన భాస్కర్ పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాబీ

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

హనుమాన్‌జంక్షన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి మార్నీడు బాబీ దిశానిర్దేశం చేశారు. స్థానిక గడివాడ రోడ్డులో సోమవారం కాంగ్రెస్ పార్టీ బాపులపాడు మండల కార్యాలయాన్ని డీసీసీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ ఆధ్వర్యంలో బాబీ ప్రారంభించారు. జిల్లా నాయకులు అబ్దుల్ మతిన్, మొవ్వా రామ్మోహన్‌రావు, ధనేకుల మురళీమోహన్‌రావు, కోకా ఫణిభూషణ్, ఆది రామ్మోహన్‌రావు, స్థానిక నాయకులు సుంకర సుభాష్ చంద్రబోస్, కొండపావులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ముగ్గులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శేషగిరిరావు, ఎస్సై సురేశ్‌బాబు, ఎంఈవో సుధారాణి

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

ఉయ్యూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం మహిళలకు మండల స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంపీడీవో శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు పలు గ్రామాల నుంచి మహిళలు తరలివచ్చి రంగురంగుల ముగ్గులు తీర్చిదిద్దారు. రూరల్ ఎస్సై సురేశ్‌బాబు, ఎంఈవో బి.సుధారాణి, డాక్టర్ హేమామహేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

యోగాతో ఏకాగ్రత సాధ్యం


హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : జ్ఞాపకశక్తి పెరగడానికి, ఏకాగ్రతతో చదవడానికి యోగా సాధన దోహదపడుతుందని గ్రంథాలయాధికారి స్వర్ణలతాదేవి, తెలిపారు. వీరవల్లి గ్రంథాలయ ఆవరణలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులతో యోగా సాధన చేయించారు. విద్యార్థులను విభజించి వారితో స్కిట్ మేకింగ్, తెలుగు కథలు చదివించారు.

● కానుమోలు గ్రంథాలయాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో కంప్యూటర్‌పై అవగాహన నిర్వహించారు. టెన్నిస్‌బాల్, త్రోబాల్ ఆడించారు.


జాస్తి శ్రీధర్‌కు కేకు తినిపిస్తున్న ఫణిశేఖర్

ఘనంగా టీడీపీ నేత జాస్తి శ్రీధర్ జన్మదినం

గన్నవరం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ టౌన్ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కల్యాణ వేదికలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అందరివాడు, నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యతనిచ్చే జాస్తి శ్రీధర్ ఆదర్శనీయుడని పేర్కొన్నారు. తిరుపతమ్మ తల్లి ఆశీస్సులతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్, తహసీల్దార్ కేవీ శివయ్య, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కాసన్నేని రంగబాబు, ఎంపీటీసీలు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, నాయకులు జాస్తి ఫణిశేఖర్, యనమదల సతీష్, చిమట శ్రీనివాసరావు, మండవ లక్ష్మీ, కాట్రగడ్డ అరుణ, పంచాయితీ కార్యదర్శి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.


చెత్త మందు పిచికారిని పరిశీలిస్తున్న జేపీబీ కుమార్

రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గన్నవరం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ జాస్తి విజయభూషణ్‌కుమార్ (బుజ్జి) అన్నారు. గత ఐదేళ్ల సాగునీటి సంఘాలు లేకపోవటం వల్ల పంట కాలువలు పూడుకుపోయాయని, రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో సాగునీటి సంఘాలను పునరుద్ధరించారని దీంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. మండలంలోని కేసరపల్లి ఏలూరు కాలువ కింద పంట కాలువలో పూడికతీత, గడ్డి మందు పిచికారి పను లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభూషణ్‌కుమార్ మాట్లాడుతూ, నీటి పారుదల సక్రమ నిర్వాహణకు కృషి చేస్తున్నామన్నారు. పూడికతీత, చెత్త వ్యర్థాలు తొలగింపుపై చర్యలు చేపట్టామన్నారు. సాగునీటి సంఘం సభ్యులు చెరుకూరి బాపయ్య చౌదరి, పల్లి ధర్మనందన, బి.అప్పారావు, అన్నే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డిపో ఏర్పాటు చేయాలి

సబ్ కలెక్టర్‌కు టీడీపీ నేత చిన రామారావు వినతి


సబ్ కలెక్టర్ చైతన్యకు వినతిపత్రం అందజేస్తున్న చినరామారావు

విజయవాడ రూరల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి) : విజయవాడ రూరల్ మండలం కొత్త అంబాపురంలో మరో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు గొడ్డళ్ల చిన రామారావు సోమవారం సబ్ కలెక్టర్ కే చైతన్యకు వినతిపత్రం అందజేశారు. నగరంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను కలిసిన రామారావు గ్రామంలోని కార్డుదారుల సమస్యలను వివరించారు. తాత్కాలికంగా మినీ డిపో ఏర్పాటు చేసి రేషన్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మల్టీ విటమిన్ ట్యాబ్లెట్ల పంపిణీ


మల్టీ విటమిన్ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమంలో సిబ్బంది

పెనమలూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఫ్లోరోసిస్ నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పీహెచ్‌సీ పరిధిలోని తాడిగడప శ్రీనగర్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ బాధితులకు మల్టీ విటమిన్ ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు. గతంలో వీరికి రీహాబిలిటేషన్ సామాగ్రి కూడా ఇవ్వడం జరిగిందని ఆరోగ్య కేంద్ర సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ బద్రీనాథ్, వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్జీవో నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

ఎన్నికల హామీలను అమలు చేయాలి

పెనమలూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల సీపీఐ డిమాండ్ చేసింది. సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. యనమలకుదురు, పోరంకి ప్రాంతాల నుంచి కార్యకర్తలు, ప్రజలు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జమలయ్య మున్నంగి నరసింహరావు, మోతుకూరి అరుణ్‌కుమార్, వాటపల్లి శ్రీరాములు, ఇజ్రాయేలు, కోటేశ్వరరావు, బాలస్వామి పాల్గొన్నారు.

రైతు సాధికారతే వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లక్ష్యం


డ్రోన్ల వినియోగాన్ని పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

ఉంగుటూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : రైతు సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం(డీఆర్సీ)డీడీఏ జ్యోతిరమణి అన్నారు. కృషి విజ్ఞానకేంద్రం (ఘంటసాల), మండల వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.నవీన్, డాక్టర్ శైలజ, డాక్టర్ అనిత, జిల్లా వనరుల కేంద్రం డీడీఏలు జ్యోతిరమణి, శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్, ఏఈవో దుర్గానాగేశ్వరరావు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : పంట అధిక దిగుబడులకు యాంత్రీకరణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తూ రైతుల సాధికారత కోసం కృషి చేయడమే వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లక్ష్యమని కృష్ణాజిల్లా నోడల్ అధికారి, కె.వి.కె. సమన్వయకర్త డాక్టర్ సుధారాణి తెలిపారు. బొమ్ములూరులో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల సహకారంతో సోమవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ కళ్యాణ్ బాబు ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ మంజువాణి, ఎస్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, జిల్లా ప్రాజెక్ట్ అధికారి పార్థసారథి, ఏవో భవాని, ఉద్యానవన శాఖ అధికారి హరిచంద్, సర్పంచ్ కాటూరి విజయ భాస్కర్, కొల్లి వీరవెంకట సత్యనారాయణ, రాష్ట్ర రైతు సమాఖ్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, వేగే కృష్ణారావు, దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్ పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్

అభయాంజనేయస్వామి సేవలో ఎస్సీ కమిషన్ చైర్మన్

హనుమాన్‌జంక్షన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ స్థానిక అభయాంజనేయస్వామిని సోమవారం దర్శించుకున్నారు. విజయవాడలో పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన కొవ్వూరు నుంచి వెళుతూ మార్గమధ్యలో ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కల్యాణి, వేమూరి శ్రీనివాసరావు, పావులూరి రామారావు, మట్టా శ్రీనివాస రావు, గరికపాటి నాగేశ్వరరావు, బొకినాల సాంబశివరావు జవహర్‌కు స్వాగతం పలికారు.

గన్నవరం : ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకునేందుకు విజయవాడ వెళుతున్న కొత్తపల్లి జవహర్‌కు గన్నవరంలో ఘనస్వాగతం లభించింది. రోడ్డు మార్గాన వెళుతున్న ఆయనను సర్పంచ్ నిడమర్తి సౌజన్య, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆపి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మట్టా వరసాయి ప్రసాద్, వనం నాగేశ్వరరావు, నాగరాజు, కోట కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



సంగమంపై చిన్నచూపు..!

- పవిత్ర సంగమాన్ని పట్టించుకోరు.. అభివృద్ధి చేయరు
- అయినా సందర్శకుల తాకిడి
- సాయంత్రమైతే సందడే సందడి
- పునర్వైభవం కోసం ఎదురుచూపులు

ఇబ్రహీంపట్నం, ఆంధ్రజ్యోతి: ప్రస్తుత బిజీలైఫ్‌లో క్షణం తీరిక లేకుండా నిత్యం ఉద్యోగ, వ్యాపారాల్లో గడిపే పట్టణ జీవులు ఆహ్లాదకర వాతావరణం కోసం ఆశ పడుతుంటారు. చల్లని గాలి, పచ్చని చెట్లు, నదీ తీరాలంటే ఇంకా ఇష్టపడుతుంటారు. మంచి పార్క్ ఉంటే బాగుండు కాసేపు అలా కూర్చొని వద్దాం అనుకుంటూ ఉంటారు. అలాంటి ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే వాటిలో కృష్ణానదీ తీరం వెంబడి ఉన్న ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం ఒకటి. ఎన్టీటీపీఎస్‌లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ఏ,బీ,సీ కాలనీల్లో క్వార్టర్స్‌లో నివాసాలుండేవారు, ఇబ్రహీంపట్నం మండలంతో పాటు కొండపల్లి మున్సిపాలిటీ, మైలవం నియోజకవర్గంలోని అనేక గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పవిత్ర సంగమ సందర్శనకు వస్తూ ఉంటారు. కొద్దిసేపు సరదాగా గడిపి వద్దాం అనుకునేవారూ ఉన్నారు. పని మీద విజయవాడ వెళ్లి వచ్చేవారు ఒక్కసారి పవిత్రసంగమం వరకు వెళ్లొద్దామనుకుంటారు. అనేక ప్రాంతాల నుంచి అనేక మంది కృష్ణానది అందాలను చూసేందుకు సాయంత్రంలో అలా వస్తుంటారు.

2014-19 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో పవిత్ర సంగమం ఒక వెలుగు వెలగింది. పర్యాటకులతో కళకళ్లాడింది. 2019-24 వైసీపీ ప్రభుత్వ హయాంలో పవిత్ర సంగమాన్ని పట్టించుకోకపోవడంతో కళ తప్పింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో మళ్లీ పవిత్ర సంగమానికి పూర్వవైభవం వస్తుందని ఎదురు చూశారు. నిత్యహారతులు ప్రారంభమవుతాయని, నాటి వైభవం తిరిగి వస్తుందని ఆశపడ్డారు. ఆ ఆశలు అడియాశలుగానే మిగిలిపోయాయి. పలుమార్లు జిల్లా అధికారులు, పర్యాటకశాఖ అధికారులు రావడం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పటమే కానీ కార్యరూపం దాల్చడం లేదు. అయినా పర్యాటకుల సంఖ్య తగ్గడం లేదు. రోజూ పెద్ద ఎత్తున జనం పవిత్ర సంగమ ప్రాంతానికి వస్తున్నారు. ముఖ్యంగా సెలవు దినాలు, ఆదివారాల్లో అయితే ఈ తాకిడి అధికం. అక్కడున్న కొద్దిపాటి ఆట పరికరాలతో పిల్లలను ఆడిస్తున్నారు. సూర్యాస్తమయం వేళ స్నానాల ఘాట్‌పై కూర్చొని కృష్ణానది అందాలను వీక్షిస్తున్నారు. కొందరు స్నానాలు చేస్తున్నారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు అనేక అవకాశాలున్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతాన్ని మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని వేడుకుంటున్నారు.

ఏదీ నాటి వైభవం



రైతులకు అండగా నిలుస్తాం

- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- ఘంటసాల మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం
- చైర్‌పర్సన్‌గా తోట కనకదుర్గ, కమిటీ సభ్యులకు అభినందనలు

ఘంటసాల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కొడాలిలోని మార్కెట్ యార్డు నందు సోమవారం ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జనసేన పార్టీ వీరమహిళ తోట కనకదుర్గ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మార్కెట్ యార్డు కార్యదర్శి ప్రేమ్‌చంద్ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా అత్తలూరి గోపిచంద్ (తెలుగుదేశం పార్టీ)తోపాటు 20మంది పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పలువురు ప్రముఖులు అభినందించి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన రూ.1674 కోట్లను



ప్రమాణస్వీకారం చేసిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులను అభినందిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

పూర్తిగా, మిల్లర్లకు చెల్లించాల్సిన రూ.470 కోట్లలో రూ.360 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతుల అకౌంట్లకు నగదు జమ చేసిందన్నారు. జూన్ 12న రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలల్లో మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని రైతుల చేతుల మీదుగా అందించామన్నారు. రేషన్ పంపిణీలో సమూల మార్పులు తెచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినందున పీడ విరగడైంది అనే కార్యక్రమాన్ని ఈ నెల 4న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం సుపరిపాలన మొదలైంది అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలమైందన్నారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, బీజేపీ నేతలు చిరువోలు బుచ్చిరాజు, రాష్ట్ర జనసేన పార్టీ నేతలు మండలి రాజేష్, అవనిగడ్డ, మొవ్వ ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, దోనేపూడి శివరామయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, టీడీపీ నేతలు పరుచూరి సుభాష్ చంద్ర బోస్, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), వేమూరి సాయి వెంకటరమణ, పరిశె చలపతి, సర్పంచ్‌లు పైడిపాముల కృష్ణకుమారి, చలపాటి రాణి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక పాల్గొన్నారు.

కొడాలిలో భారీ ర్యాలీ

చల్లపల్లి మండలానికి చెందిన తోట కనకదుర్గ ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసేందుకు కూటమి నేతలతో కలిసి భారీ ర్యాలీగా కొడాలికి చేరుకోగా, ఘంటసాల మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆమెకు స్వాగతం పలికారు. డప్పువాయిద్యాలు, బాణాసంచాతో కార్యకర్తలు సందడి చేశారు. ఆసాంతం ఉల్లాస, ఉత్సాహభరితంగా ర్యాలీ సాగింది. కొడాలిలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఏఎంసీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



కూలర్ ఎదురుగా కూర్చుని సేద తీరుతున్న ప్రయాణికులు

హాట్ సమ్మర్‌లో కూల్

- విజయవాడ బస్టాండ్‌లో కూలర్ల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

ఆసియాలోనే రెండో అతిపెద్ద బస్టాండ్ నగరంలోని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బస్‌స్టేషన్. అందులోనూ విజయవాడలో వేసవి కాలం మండిపోతుంది. సాధారణ రోజుల కంటే రోహిణి కార్తె రోజుల్లోనైతే అడుగు బయటపెట్టలేని పరిస్థితి. ఈ సమయంలో బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎండ తాపం నుంచి ఉపశమనం కలిగించడం కోసం అధికారులు కూలర్లను ఏర్పాటు చేశారు. అధికారులు చూపుతున్న శ్రద్ధపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - ఆంధ్రజ్యోతి, విజయవాడ

టెక్నాలజీతో నేరాలను కట్టడి చేస్తున్నాం

- సత్యనారాయణపురం మోడల్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో హోంమంత్రి అనిత
- సదుపాయాలపై ప్రశంసలు

విజయవాడ/సత్యనారాయణపురం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌కు జోడించి నేరాలను కట్టడి చేస్తున్నామని హోంమంత్రి అనిత అన్నారు. విజయవాడలోని సత్యనారాయణపురం జీఎస్ రాజు రోడ్డులో రూ.2.5 కోట్లతో నిర్మించిన మోడల్ పోలీస్‌స్టేషన్‌ను డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి సోమవారం ఆమె ప్రారంభించారు. అధికారుల గదులు, విభాగాలను, ఎంపీ కేశినేని శివనాథ్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ప్రారంభించారు. ఇతర విభాగాలను సీపీ రాజశేఖరబాబు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత ప్రారంభించారు. ఏసీపీ నుంచి కానిస్టేబుల్ వరకు అందుబాటులో ఉండేలా పోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించడం బాగుందని హోంమంత్రి ప్రశంసించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో పట్టుకో





డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, సీపీ ఎస్వీ రాజశేఖరబాబుతో కలిసి మోడల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి అనిత, సత్యనారాయణపురం మోడల్ పోలీస్ స్టేషన్

గలుగుతున్నామంటే ఇన్విజబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యమన్నారు. రాష్ట్రంలో వ్యాయామశాల ఉన్న ఏకైక పోలీసు స్టేషన్ ఇదేనన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలో సుమారు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇప్పటికే జగ్గయ్యపేట, నందిగామ, పశ్చిమ నియోజకవర్గాల్లో 80శాతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సత్యనారాయణపురం పోలీసుస్టేషన్ మిగిలిన పోలీసు స్టే షనలకు రోల్‌మోడల్‌గా ఉండాలన్నారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణను ఎమ్మెల్యే సీట్లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. స్టేషన్‌లో టెక్నాలజీ అంశాలను సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ జి.గుణరాము అధికారులకు వివరించారు. తొలుత హోంమంత్రి అనిత మొక్కలు నాటి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఏఆర్ డీసీపీ ప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు, శాంతిభద్రతల విభాగం ఏడీసీ జి.రామకృష్ణ, ఏసీపీ స్రవంతి రాయ్ పాల్గొన్నారు.

నేడు నగరానికి 'భైరవం' హీరో త్రయం

గాంధీనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతున్న 'భైరవం' చిత్రంలో నటించిన హీరోలు సందడి చేసేందుకు మంగళవారం నగరానికి రానున్నారు. ప్రేక్షకులను కలిసి ధన్యవాదాలు తెలిపేదుకు చిత్రబృందం శ్రీకారం చు ట్టింది. మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ శ్రీనివాస్ అలంకార్ థియేటర్‌ను సందర్శించి ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలుపుతారని అన్నపూర్ణ స్టూడియోస్ మేనేజర్ పీవీ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రేక్షకులతో కలిసి మ్యాట్నీషో తిలకిస్తారన్నారు.

- నిర్వాహకులకు, ఖాతాదారులకూ పోలీసుల ఆహ్వానాలు

బాబూ.. 'చిట్టీ'..!

- స్టేషన్లలోనే కౌన్సెలింగ్
- నిర్వాహకుల 'లెక్కలు' చూసే అవకాశం

ఆంధ్రజ్యోతి - విజయవాడ: చిట్టీల నిర్వాహకులకు పోలీసు పిలుపులు అందుతున్నాయి. వారితోపాటు సభ్యులుగా ఉన్నవారికీ ఆహ్వానాలు వెళ్తున్నాయి. చిట్టీలకు సంబంధించిన చిట్టాలను బయటకు తీయబోతున్నారు. ఏడాదిగా ఇలాంటి మోసాలను బయటకు తీసిన పోలీసులు నిర్వాహణలోని వాస్తవాలను బాహ్య ప్రపంచానికి తెలియజేయాలని భావిస్తున్నారు. ఇటీవల జరిగిన యూపిక్స్ సినీ యానిమేషన్ స్కీం, తాజాగా బయటపడిన బంగారం చిట్టీల బాగోతంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. యూపిక్స్ సినీ యానిమేషన్ నిర్వాహకుడు నిడుమోలు కిరణ్ పెట్టుబడికి రెట్టింపు ఇస్తానని చెప్పి రూ.600 నుంచి రూ.800 కోట్ల వరకు ఖాతాదారులకు ముసుగు వేశాడు. ఈ కేసును ఛేదించే పనిలో పోలీసులుండగా బంగారంతో చిట్టీలు నిర్వహించి ముచ్చెర్ల శ్రీనివాసరావు ఖాతాదారులను నిలువునా ముంచేశాడు. ముచ్చెర్ల రూ.100 కోట్ల వరకు ఖాతాదారులకు షాక్ ఇచ్చాడని తెలుస్తోంది. బాధితుల ఫిర్యాదు ప్రకారం ఈ లెక్క రూ.80కోట్ల వరకు తేలింది. యూపిక్స్ సినీ యానిమేషన్, బంగారం చిట్టీల మోసాలు పోలీసు కమిషనరేట్‌లో పెను సంచలనం కలిగించాయి. ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా చిట్టీలు నిర్వహించి తర్వాత బోర్డు తిప్పేస్తున్న సంస్థల వ్యవహారాను బయటకు తీయడానికి పోలీసులు నిర్ణయించారు. విజయవాడ నగరం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఏ ఏ పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ప్రైవేటు స్కీంలు అమలు జరుగుతున్నాయన్న సమాచారాన్ని సేకరించారు.



ఆధారాలు - హామీలు చూపించాల్సిందే

ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 352 మంది అనధికారికంగా చిట్టీలు, స్కీంలు నిర్వహిస్తున్నట్టు పోలీసులు లెక్కలు తేల్చారు. వీధుల్లో, బంధువర్గాల్లో, స్నేహితులు ఇలా చిట్టీలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. 300 మంది చిట్టీలు నిర్వహిస్తుండగా, మిగిలిన 52 మంది వేర్వేరు రకాలుగా స్కీంలు ప్రారంభించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఏపీ పోలీసు స్టేషన్ల పరిధిలో ఎంతమంది ఉన్నారన్న లెక్కలను తీశారు. క్రైమ్స్ డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి కమిషనరేట్‌లోని మొత్తం ఇన్‌స్పెక్టర్లతో సోమవారం సెల్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీసుల లెక్కల ప్రకారం 352 మంది అని తేలినప్పటికీ ఇటువంటి వాళ్లంతా వేలల్లో ఉంటారని తెలుస్తోంది. ఈ నిర్వాహకులకు అందరికీ పోలీస్‌స్టేషన్ల వారీగా పిలుపులు వెళ్తున్నాయి. చిట్టీలకు సంబంధించిన మొత్తం రికార్డులను, లెక్కలను పోలీసులకు చూపించాలి. నిర్వాహకులను సేకరించిన వివరాలతో వారి వద్ద చిట్టీలు వేస్తున్న ఖాతాదారులకు ఫోన్లు చేస్తున్నారు. నిర్వాహకులను, ఖాతాదారులతో ఒకేసారి సమావేశం ఏర్పాటుచేసి మొత్తం లెక్కలను చూడబోతున్నారు. ఎవరెవరు ఎన్ని చిట్టీలు, ఎంత మొత్తంలో నిర్వహిస్తున్నారో తెలుసుకున్న తర్వాత ఇప్పటి వరకు ఎన్ని నెలలు పూర్తయ్యాయి, అందులో సభ్యులు చెల్లించిన మొత్తం, సభ్యులకు చెల్లించిన మొత్తాల లెక్కలు చూడబోతున్నారు. చిట్టీల మొత్తాలను చెల్లించకపోతే హామీగా ఏమి చూపించారన్న వివరాలు సభ్యులు సమక్షంలోనే తేల్చాలని నిర్ణయించారు. దీని ద్వారా ముందుముందు ఎవరెవరు టోకరా వేయడానికి అవకాశం ఉందో స్పష్టంగా తేలుతుందన్న భావనలో పోలీసులు ఉన్నారు.



అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘం రాష్ట్ర శాఖ పదాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వైపీ రామిరెడ్డి

ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి

ఏబీఆర్ఎస్ఎం శాఖల విస్తరణ

గుణదల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఏబీఆర్ఎస్ఎం శాఖలను విస్తరించేలా చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశనం చేసినట్టు అఖిల భారత రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వైపీ రామిరెడ్డి తెలిపారు. అఖిల భారత రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘం (ఏబీఆర్ఎస్ఎం) రాష్ట్ర శాఖ పదాధికారుల సమావేశం విజయవాడ క్లబ్‌నందు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థల్లో అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ డీఎస్‌వీ ఎస్ బాలసుబ్రహ్మణ్యం తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా నేటికీ అధ్యాపకుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు అధ్యాపకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంపై ఇప్పటికే ముఖ్యమంత్రి, విద్యాశాఖ, ఆర్థికశాఖ మంత్రికి వినతి పత్రాలివ్వడం జరిగిందన్నారు.

'బంగారం శ్రీను' దొంగ తెలివి

కుటుంబ సభ్యుల పరారీ ● కోర్టులో లొంగుబాటు పిటిషన్

విజయవాడ, మే 2 (ఆంధ్రజ్యోతి): బంగారం చిట్టీలతో ఖాతాదారులకు ఝలక్ ఇచ్చిన ముచ్చెర్ల శ్రీనివాసరావు దొంగ తెలివిని ప్రదర్శిస్తున్నాడు. రెండ్రోజుల్లో వచ్చి ఖాతాదారులకు చెల్లిస్తానన్న ఆయన చేస్తున్న వ్యవహారాలు వేరుగా కనిపిస్తున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు పోలీసుల ముందుకు వెళ్లి హాజరు వేయించుకున్న ఆయన సతీమణి పరారయ్యారు. జర్మనీ నుంచి ఇటీవలే వచ్చిన అతడి కుమారుడు నిఖిల్, హైదరాబాద్‌లో ఉంటున్న కుమార్తె సాయి అమృత, అల్లుడు అభిలాష్ సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారిపై పోలీసులు లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. వాసవీ క్లబ్‌లోని కొంతమంది ఆప్తులతో శ్రీనివాసరావు ఫోన్లలో సంభాషణలు చేస్తున్నట్టు తెలిసింది. మరోపక్క న్యాయపరంగా చిక్కులు లేకుండా ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇప్పటికే న్యాయవాదులతో సంప్రదింపులు చేస్తున్నట్టు తేలింది. ఆయన తరఫున ఓ న్యాయవాది కోర్టులో లొంగుబాటు పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని న్యాయస్థానం తిరస్కరించినట్టు తెలిసింది. శ్రీనివాసరావు కోర్టుకు వస్తున్నాడనుకున్న పోలీసులు నిఘా పెట్టారు. న్యాయస్థానం మెట్లు ఎక్కేలోపు సంకెళ్లు వేయడానికి సిబ్బందిని నియమించారు. తీరా చూస్తే శ్రీనివాసరావు కోర్టుకు రాకుండా న్యాయవాది ద్వారా పిటిషన్ దాఖలు చేయించారు. శ్రీనివాసరావు విజయవాడ చుట్టుపక్కలే ఉన్నాడని ప్రచారం నడుస్తోంది. పోలీసులు వేస్తున్న అడుగులను స్నేహితుల ద్వారా తెలుసుకుంటున్నాడని తెలుస్తోంది. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీ తనది కాదని, తన కుమార్తె ఆ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోందని వివరించినట్టు కొంతమంది సన్నిహితులు చెబుతున్నారు. లబ్బీపేట వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌లో ఒక సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నట్టు తెలిసింది. రోజులు గడుస్తున్న కొద్దీ ఆయన లీలలు బయటకు వస్తున్నాయి.



ధర్నాలో నినాదాలు చేస్తున్న బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

డీఎస్సీ పరీక్షకు 90 రోజుల గడువు ఇవ్వాలి

- బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

గాంధీనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 90 రోజులు శిక్షణ ఇచ్చాకే డీఎస్సీ నిర్వహిస్తామన్న హామీని మరిచిపోయిందన్నారు. స్థానిక ధర్నాచౌక్‌లో సోమవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలని, నార్మలైజేషన్ పద్ధతి కాకుండా ఒకే పరీక్ష నిర్వహించాలని, టెట్ తర్వాతే డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఏడేళ్లుగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు కేవలం 45 రోజుల గడువే ఇచ్చి ఒత్తిడికి గురిచేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే ఒత్తిడి తట్టుకోలేక ముగ్గురు అభ్యర్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసేందుకు బయల్దేరిన రామచంద్ర యాదవ్‌ను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని తెలపడంతో ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారు.

వైసీపీ అరాచకపాలన ముగిసి ఏడాది

- రాష్ట్రమంతటా ఘనంగా వేడుకలు
- జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని

భారతీనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఈ నెల 4వ తేదీ నాటికి అరాచక పాలన ముగిసి ఏడాది పూర్తవడంతో పాటు కూటమి ప్రభుత్వం సుపరిపాలన మెదలై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రమంతట ఘనంగా వేడుకలు నిర్వహించాలని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను సోమవారం ఒక ప్రకటనలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వేడుకలను జనసేన నేతలు డిజిటల్ క్యాంపెనింగ్‌లో భాగంగా సోషల్ మీడియాలో వచ్చేలా చూడాలని కార్యకర్తలకు తెలిపారు. వెన్నుపోటు దినం చేసే అర్హత వైసీపీ పార్టీ లేదన్నారు. రానున్న రోజుల్లో వైసీపీకి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు.

పర్యావరణ సమతుల్యతకు కృషి చేయాలి

- భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాంధీ

మోపిదేవి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమోలు గాంధీ తెలిపారు. కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చేపట్టిన జల జన జాగరణ యాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం మోపిదేవి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది తీరాన అనేక నగరాలు డ్రైనేజీ, పారిశ్రామిక కెమికల్ వ్యర్థాలు నది జలాల్లోకి చేరి కలుషితమవుతున్నాయన్నారు. కిసాన్ సంఘ ప్రతినిధులు కామిశెట్టి రమేష్, అల్లూరి శ్రీనివాసరావు, జివి.నగరాయులు, గంటా నరసింహారావు, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, మేడసాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 510



సత్రంపాలెం సెంటర్ రోడ్డు బాగుచేయాలి

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మసూలా బీచ్ ఫెస్టివల్ సందర్భంగా చిలకలపూడి నుంచి మంగినపూడి వరకు శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. సత్రంపాలెం సెంటర్ రోడ్డును కూడా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ నాయకులు లింగంఫిలిప్, జగన్, వడుగు చైతన్యకుమార్, దేవభక్తుని నిర్మల, వడుగు రత్నకుమారి తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. సంఘం నాయకులు లింగం ఫిలిఫ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంత ప్రజలకు రెండు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీలు అమలు చేయాలన్నారు. సూపర్‌సిక్స్ అమలులో భాగంగా ఇళ్ల నిర్మాణానికి రూ.నాలుగు లక్షలు ఇవ్వాలని కోరారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆటోనగర్ వర్కర్ల సంఘం నాయకులు

ఆటోనగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం ఆటోనగర్‌లో రోడ్లు, తాగునీటి సదుపాయం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలంటూ సోమవారం కలెక్టరేట్ వద్ద ఆటోనగర్ వర్కర్ల సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు నాగ వెంకట సురేంద్రప్రసాద్, నాయకులు కొప్పినేని రాఘవ, జోగేంద్రరావు, సురేష్, జగదీష్, హుస్సేన్, చింతా రవి మాట్లాడుతూ, డ్రైనేజీ సదుపాయం సరిగా లేక చిన్నపాటి వర్షానికే రోడ్లు ముంపునకు గురవుతున్నాయన్నారు. ఆటోనగర్‌లో సరైన వసతులు లేక కార్మికులు పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.



డీఆర్కే ప్రసాద్‌తో కలిసి స్వచ్ఛ చల్లపల్లి సేవలో పాల్గొన్న పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు

స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిదాయకం : విక్కుర్తి

చల్లపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం స్ఫూర్తిదాయకమని పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ప్రశంసించారు. సోమవారం 3488వ రోజు స్వచ్ఛసేవలో ఆయన పాల్గొని స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి సేవలందించారు. పదేళ్ల పూర్తిచేసుకున్న స్వచ్ఛ ఉద్యమం దేశానికే స్ఫూర్తిదాయకమన్నారు. డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలో సేవలందిస్తున్న స్వచ్ఛ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. శ్రీనివాస్ సోదరుడు రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, వైఎస్ఆర్ యువసేన సభ్యులు పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీహరి, పున్నయ్యచౌదరి, బాజీ ప్రసాద్, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేకనూరు ప్రజలకు విద్యుత్ వెతలు

అవనిగడ్డ రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : వేకనూరులో విద్యుత్ సరఫరాకు తరచూ ఆటంకం కలుగుతుండటంతో తీవ్ర నష్టాలకు గురవుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. విద్యుత్ ట్రిప్ అవ్వటంతో ఇంటిలోని విద్యుత్ ఉపకరణాలు దెబ్బతింటున్నాయన్నారు. వేకనూరులో లోఓల్టేజీ సమస్యను పరిష్కరించటంతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



డంపింగ్ యార్డు వద్ద రహదారిపై కమ్ముకున్న పొగ



రోడ్డుపైకి వచ్చిన డంపింగ్ యార్డులోని చెత్త



జంతు వ్యర్థాల కారణంగా కుళ్లి చమురు కారుతున్న చెత్త

పొగ..దుర్గంధంతో ప్రజలకు నరకం

● అవనిగడ్డను వేధిస్తున్న డంపింగ్ యార్డు సమస్య

● అంటువ్యాధులు ప్రబలుతాయని బందలాయి చెరువు, ఎస్టీ కాలనీ వాసుల ఆందోళన

(ఆంధ్రజ్యోతి -అవనిగడ్డ) : అవనిగడ్డలో డంపింగ్ యార్డు సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. అవనిగడ్డ - నాగాయలంక ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డులో నిన్నటి వరకు మంటల కారణంగా కమ్ముకున్న పొగతో అల్లాడిన ప్రజలు నేడు వర్షాల కారణంగా జంతు వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు రోడ్డుపైకి వచ్చి కుళ్లి కంపుకొడుతూ దుర్గంధం వస్తుండడంతో ముక్కుమూ టసుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుళ్లిపోయిన పండ్లు, జంతు వ్యర్థాల కారణంగా పురుగులు, ఈగలు వ్యాప్తి చెందుతున్నా పంచాయతీ సిబ్బంది కనీస చర్యలు తీసుకోకపోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవనిగడ్డ ప్రధాన రహదారి పక్కనే ఉన్న డంపింగ్ యార్డుకు చెత్తను తరలించే ట్రాక్టర్లు రోడ్డు పక్కనే ఆ చెత్తను పారబోయటం గాలికి, జంతువులు చెల్లాచెదురు చేయటంతో అది రోడ్డుపైకి రావటం, వారానికి ఒకసారి ఎక్స్‌కవేటర్‌తో పెట్టి వెనక్కి జరపటం చేస్తూ డంపింగ్ యార్డు నిర్వహణ కోసమే పంచాయతీ ఏటా లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితి. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, డంపింగ్ యార్డుకు అటు, ఇటు ఉన్న బందలాయిచెరువు, ఎస్టీ కాలనీల ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ స్పందించి డంపింగ్ యార్డులో జంతు వ్యర్థాలు, కుళ్లిన పండ్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త వేసేటప్పుడు డంపింగ్ యార్డు వెనుక వైపు వరకు దారి తీసుకుని అక్కడ చెత్త వేసి రహదారిపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

18 దేవాలయాలకు ఇన్‌చార్జి ఈవోగా ఆంజనేయస్వామి

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : బచ్చుపేట వేంకటేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి సమ్మెట ఆంజనేయస్వామిని గూడూరు మండలంలోని 18 దేవాలయాలకు ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారిగా నియమిస్తూ సోమవారం ఉత్వర్వులు జారీ చేశారు.

పృథ్వీశ్వరస్వామి రాజగోపుర తృతీయ వార్షికోత్సవాలు 4, 5 తేదీల్లో

చల్లపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : నడకుదురు బాలాత్రిపుర సుందరి సమేత పృధ్వీశ్వరస్వామి దేవాలయ రాజగోపుర తృతీయ వార్షిక మహోత్సవాలు ఈనెల 4, 5 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. రాజగోపుర నిర్మాణ దాతలు మండవ రవీంద్ర..రమణకుమారి దంపతులచే పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బుధవారం గణపతిపూజ, కుంకుమార్చనలు, 5వ తేదీ గణపతిపూజ, కుంభాభిషేకం నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథిగా పద్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ 5వ తేదీ ఉదయం 11 గంటలకు పాల్గొని పృధ్వీశ్వరస్వామి విశిష్టతపై ఉపన్యసిస్తారన్నారు.

కాల్వగండ్లు పూడ్చండి : మోపర్రు రైతుల వినతి



మంత్రి కొల్లు రవీంద్రకు సమస్యలు వివరిస్తున్న మోపర్రు రైతులు

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : బుడమేరు వరదల సమయంలో పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామంలో మురుగు కాల్వలకు పడిన గండ్లను తక్షణం పూడ్చించాలని మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీకి రైతులు మొరపెట్టుకున్నారు. జడ్పీ సమావేశపు హాలులో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీలకు రైతులు తమ సమస్యను వివరించారు. బుడమేరు వరదలకు కాలువ గట్లు తెగిపోవడం వల్ల పంటలు పూర్తిగా నష్టపోయాయన్నారు. కాలువ గట్లు బలోపేతం చేయాలని రైతులు కోరారు. రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మంత్రిని రైతులు కోరారు. సమస్యను పరిష్కరిస్తామని రైతులకు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ హామీ ఇచ్చారు.



మునేశ్వరరావుకు కనపర్తి సత్కారం

అవనిగడ్డ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మునేశ్వరరావులాంటి కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి కోడూరు నుంచి సైకిల్‌పై వెళ్లి పార్టీ అధినేత చంద్రబాబు ప్రశంసలు పొందిన దూళిపూడి మునేశ్వరరావును సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఆ పార్టీ నేతలు మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, కర్రా సుధాకర్, మండలి రామ్మోహనరావు, పిల్లి మల్లిఖార్జునరావు, పరిశె మౌళి, ఉప్పల ప్రసాద్, దాసినేని శ్రీనివాసరావు, మేడికొండ విజయ్, గుంటూరు వినయ్ పాల్గొన్నారు.

కనపర్తికి టీడీపీ నేతల సత్కారం

అవనిగడ్డ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు విశేషంగా కృషి చేస్తున్న రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావును చల్లపల్లి మండలం మాజేరు గ్రామ పార్టీ నేతలు సోమవారం ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కనపర్తి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసిన మాజేరు నేతలు స్థానిక సమస్యలు వివరించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. మహానాడు కార్యక్రమం ఘన విజయం సాధించిన సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. మట్టా నరసయ్య, చిల్లిముంత శ్రీనివాసరావు, యార్లగడ్డ శేషు, మోత్కూరి అంకాలరావు, ఒగ్గు కోటయ్య, కాకర్ల దుర్గానాగేశ్వరరావు, శొంఠి శివయ్య, యార్లగడ్డ రుక్మిణేశ్వరరావు పాల్గొన్నారు.



కనకదుర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి చల్లపల్లి నుంచి భారీ ర్యాలీ

చల్లపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోట కనకదుర్గ, డైరెక్టర్లప్రమాణ స్వీకారానికి చల్లపల్లి నుంచీ కూటమి నేతలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన నేతలు, కార్యకర్తలు చల్లపల్లి తరలి రాగా, టీడీపీ, బీజేపీ నేతలు వారికి జతకలిశారు. ఆరుమండలాల ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చల్లపల్లిలోని జనసేన కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. యువత పెద్దసంఖ్యలో ర్యాలీలో కదంతొక్కారు. ప్రత్యేక వాహనంపై ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువనేత మండలి వెంకట్రామ్, కూటమి నేతలతో కలిసి ఏఎంసీ ఛైర్‌పర్సన్ తోట కనకదుర్గ ఊరేగింపుగా కొడాలి వెళ్లారు. జనసైనికులు ర్యాలీపై పూలవర్షం కురిపించారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, శీలం అశ్విన్‌కుమార్, నేతలు పాల్గొన్నారు.

పాగోలులో డ్రెయినేజీ పనులు ప్రారంభం



చల్లపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో పాగోలు గ్రామంలో రెండు డ్రెయినేజీలను నిర్మిస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారు బాబు) తెలిపారు. రూ.5లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పనులను సోమవారం పూజ చేసి ప్రారంభించారు. సుమారు నాలుగు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే రెండో డ్రైనేజీ పనులు సైతం త్వరలో ప్రారంభించనున్నట్లు బంగారుబాబు చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ భోగాది జగత్, కార్యదర్శి పిట్టి రాంబాబు, టీడీపీ నేత వేమూరి రమేష్‌బాబు, మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో మెగా జాబ్‌మేళా నేడు

చల్లపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహిం చనున్నట్లు కళాశాల కరస్పాం డెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పి.రమేష్‌బాబు తెలిపారు. సీఐఐ మోడల్ కెరీర్ సెంటర్ విజయవాడ ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. అభ్యర్థులు రెజ్యూమ్ హార్డ్ కాపీలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫోటో, సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



కోడూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : జరుగువానిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవస్థానంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం వైభవంగా జరిగింది. మూడు రోజులుగా ఆలయం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక హోమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం 8.09 గంటలకు గణపతి, దక్షిణామూర్తి, ధ్వజ, శిఖర సహిత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం 10 వేల మంది భక్తులకు బారీ అన్నసమారాధన నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ వారు పర్యవేక్షించగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

సీతారాముల విగ్రహాలు..

గూడూరు : గూడూరులో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం పుణ్యాహవచనం, పూర్ణాహుతి, శాంతి కల్యాణం, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భావనారుషి ఆలయ వార్షికోత్సవం



పెడన, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : భద్రావతీ సమేత భావనారుషి ఆలయ 11వ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. శివశ్రీ ఐలూరి జయకిషోర్ శిష్య బృందం నేతృత్వంలో సోమవారం ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. కొనసం వెంకట సత్యనారాయణ, కరుణకుమారి దంపతులు స్వామి వారి కల్యాణం జరిపి అన్నసమారాధన నిర్వహించారు. అనుముల పూర్ణచంద్రరావు, నందం చినబాబు, చిలుకోటి గోవిందు, బొడ్డు ప్రసాద్, యక్కల శ్రీనివాసరావు, కొనసం గంగాధరరావు పాల్గొన్నారు.



ఢమరుకాలు, త్రిశూలాల ఊరేగింపు

పెడన, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : కాశీ నుంచి పెడన భక్తబృందం తీసుకువచ్చిన పరమేశ్వరుడికి ప్రీతిపాత్రమైన ఢమరుకాలు, త్రిశూలాలు, వింజామర లు, రుద్రాక్షలు, భజన తాళాలు, హారతులిచ్చే పరికరాలు, శంఖాలు తదితరాలను సోమవారం పిచ్చుక ఫణికుమార్ ఇంటి నుంచి ఊరేగింపుగా అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి తీసుకువెళ్లారు. అర్చక స్వామి గూడూరు శివదత్త ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాన అర్చకుడు గూడూరు అగస్త్యయ్య, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బళ్ల ప్రసాద్‌లకు స్వాధీనం చేశా రు. పిచ్చుక ఫణికుమార్, కర్ణా మోహనరావు, కట్టా నిర్మల్‌కుమార్, సాంబశివరావు, కొసనం హేమానంద్, సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.




బహుమతి అందుకుంటున్న విజేత, పర్యవేక్షిస్తున్న కమిషనర్

యోగాంధ్రలో ముగ్గుల పోటీలు

మచిలీపట్నం టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్రలో భాగంగా సోమవారం మచిలీపట్నంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మునిసిపల్ ప్రధాన పార్కులో నిర్వహించిన ముగ్గుల పోటీలను కమిషనర్ బాపిరాజు సందర్శించారు. సచివాలయాల్లో ముగ్గుల పోటీలు జరిగాయి. **మోపిదేవి :** మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీతా సుమతి ప్రథమ బహుమతి, కందుల శ్రీలత ద్వితీయ బహుమతి, తుమ్మా లక్ష్మి తృతీయ బహుమతి సాధించారు. ఎంపీపీ రావి దుర్గావాణి, ఎంపీడీవో జె.స్వర్ణభారతి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యాలయ పర్యవేక్షకులు పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



గూడూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని యాదవ లేళ్లగరువు గ్రామంలో మడుగుల అం కమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, డీసీ ఛైర్మన్ పోతన స్వామి, పుప్పాల భద్ర య్య, గోపీ నాగబాబు, ఆలయ కమిటీ సభ్యులు కుంభం నాగ బాబు, కుంభం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగిత కృష్ణప్రసాద్‌ను దుశ్శాలువాలతో సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

మౌలిక సౌకర్యాలు కల్పించాలి

బంటుమిల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): మౌలిక సౌకర్యాలు కల్పించాలంటూ జగనన్న కాలనీ ప్రజలు సోమవారం ఇన్‌చార్జ్ ఎంపీడీవోకు అర్జీ ఇచ్చారు. బంటుమిల్లి, ములపర్రు, మల్లేశ్వరం, కొర్లపాడు, నాగేశ్వరరావుపేట గ్రామాలకు చెందిన జగనన్న కాలనీ వాసులు దాదాపు 35 కుటుంబాల ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీ ఇచ్చారు.

యువతి అనుమానాస్పద మృతి

నాగాయలంక, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మెరకపాలెంలో యువతి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్సై కె.రాజేష్ తెలిపారు. కర్రా కుమారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తండ్రి చనిపోవటంతో తల్లి కుమారి గుల్లలమోద లైట్ హౌస్ దగ్గర పని చేస్తోంది. 15 రోజుల క్రితం కుమారి ఉద్యోగ నిర్వహణ నిమిత్తం లైట్‌హౌస్ వద్దకు వెళ్లగా, ఇంటర్ చదివి ఇంటి వద్ద ఖాళీగా ఉంటోన్న పెద్ద కుమార్తె అనూష (18) జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయింది. తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

పెడన రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : దావోజీపాలెం గ్రామంలో పోతుల నాగేశ్వరరావు (70) మృతి చెందగా, అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయలను ఉప సర్పంచి కాగిత లక్ష్మి మృతుడి కుమారుడికి అందజేశారు. కుటుంబ సభ్యులకు లక్ష్మి, నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 510

యోగా గురువులకు సత్కారం

కూచిపూడి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మొవ్వ క్షేత్రయ్య కల్యాణ మండపంలో వారం రోజులపాటు శిక్షణ ఇచ్చిన యోగా గురువులను ఇండియన్ రెడ్‌క్రాస్ మొవ్వ మండల శాఖ సోమవారం సత్కరించింది. బోలెం వెంకట నాగ శివ, నాగ బసవయ్య, లీలా మోహన్ వర్మలు పలువురు అధికారులు, గ్రామస్థులకు యోగాలోని వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, తాతినేని పూర్ణచంద్రరావు, వీరంకి తులసీదాస్, గొరిపర్తి వెంకట రమణ పాల్గొన్నారు.



యోగా గురువులను సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు



ధర్నా చేస్తున్న మండపాడు కాలనీ మహిళలు

ఎన్నికల హామీలను నెరవేర్చాలని ధర్నా

గుడివాడ రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు ఒక్కటీ నెరవేర్చలేదని న్యూ మండపాడు కాలనీ మహిళలు సోమవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వెనిగండ్ల రాముకు గంపగుత్తగా మండపాడు కాలనీ వాసులు ఓట్లు వేశామన్నారు. ఓట్లువేసిన తర్వాత మండపాడు కాలనీ వైపు కనీసం కాలనీలో చిన్నపనులు కూడా చేయకుండా హామీలు విస్మరించారని గ్రామస్థులు వాపోతున్నారు. మండపాడు కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, ఇంటి పన్నులు వేయిస్తానని, స్వచ్ఛమైన తాగు నీరు ఇస్తామని, రవాణా సౌకర్యంకల్పిస్తానని తదితర హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని ఇప్పుడు పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు.

వరి విత్తనాలు సిద్ధం

గుడివాడ రూరల్ : గుడివాడ మండలంలో వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఏవో బోలెం అనంతలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంటియూ 1318 వరి రకం 78.71 క్వింటాళ్లు వ్యవసాయ శాఖ దగ్గర ఉన్నాయని తెలిపారు. అవసరమైన రైతులు కొనుగోలు చేసుకోవచ్చునని తెలిపారు. 30 కిలోల బ్యాగ్ 1110లు అన్నారు. కేజీ వరి విత్తనాలు రూ.42లు అని తెలిపారు. ఒక్కొక్క కేజీకి రూ.5లు సబ్సిడీ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఎక్కువ మంది రైతులు వరి నారుమడులు ట్రాక్టర్లలో దున్నుకుంటున్నారని, సలహాలు కావాలన్నా ఆర్‌ఎస్‌కే సెంటర్ల వద్దకు వెళ్లి ఏఈవోలను కలవచ్చునని ఆమె తెలిపారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తా

● కలెక్టర్ డీకే బాలాజీ

పెదపారుపూడి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ రైతులకు భరోసానిచ్చారు. సోమవారం ఆయన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలసి మోపర్రు గ్రామ పరిధిలోని పొలాల వద్ద గత బుడమేరు వరదలకు ముదురు కాలువ కు పడిన గండ్లను పరిశీలించారు. వచ్చిన వరదలకు నీరు సరిగా ముందుకు పారక, కాలువ కట్టలు తెగిపోవటంతో పంటలు పూర్తిగా మునిగిపోయి నష్టపోయామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గండ్ల మరమ్మతుల కోసం ఏఏ నిధులు అందుబాటులో ఉన్నది జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడామన్నారు. గండ్లను పూడ్చి, కాలువ గట్ల బలోపేతానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో లేవని రైతులు కలెక్టర్‌కు దృష్టికి తీసుకురాగా, రైతులకు అవసరమైన విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, తద్వారా పంటలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, జలవనరుల శాఖ ఈఈ కిరణ్, మండల తహసీల్దార్ వై.రంగారావు, మండల టీడీపీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, నీటి సంఘం అధ్యక్షులు ఉజ్జినేని చంద్రశేఖర్, రాజేష్, అనిల్, చిలక ఆంజనేయులు, కలపాల కిషోర్, రైతులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ , ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

19వ తేదీలోగా ఆక్రమణల తొలగింపు పూర్తి

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కవి రాజ కళామందిరం ప్రభుత్వ భూమి అని, ఈ నెల 19వ తేదీ లోపు పూర్తిస్థాయిలో ఆక్రమణ దారులను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. కవి రాజ కళామందిరాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. గతేడాది సెప్టెంబర్ 21వ తేదీన ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశామన్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 19వ తేదీలోపు ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశామని వివరించారు. మంగళవారం పూర్తిస్థాయిలో అన్ని ఆక్రమణలు తొలగించి, సదరు స్థలాన్ని పురపాలక సంఘం అభివృద్ధి కోసం ఉపయోగించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, ఏసీపీ ఏసుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆక్రమణలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్

ముమ్మరంగా డ్రెయిన్లలో పూడికతీత పనులు

తోట్లవల్లూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : వరినాట్లు వేశాక వర్షాల ముంపుకి గురై రైతులు ప్రతి ఏడాది నష్టపోతున్నందున ఈ ఏడాది ముందస్తుగానే డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టామని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. వల్లూరుపాలెం వద్ద ఏనుగులకోడు డ్రెయిన్‌లో రూ 2.90 లక్షలతో సోమవారం చేపట్టిన గుర్రపుడెక్క, తూడు తొలగింపు పనులకు ఎమ్మెల్యే పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏనుగులకోడు డ్రెయిన్ రెండు వైపుల కట్టల పటిష్టతకు రూ. 60 లక్షలతో అంచనాలు తయారుచేసి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో ఆగాకోడు చానల్‌లోని పూడికను కూడా తీయిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, వల్లూరుపాలెం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ రవిబాబు, సర్పంచ్ మూడే శివశంకర్, టీడీపీ నాయకులు ఆచంట కోటిబాబు, కొనకాల వాసు, ఈడే వాసు, జిడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పూడికతీత పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం

పమిడిముక్కల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : వంటగ్యాస్ బండ పేలి ఇళ్లు ధ్వంసమైన సంఘటన ఆదివారం రాత్రి కపిలేశ్వరపురం ఎస్సీకాలనీలో చోటుచేసుకుంది.. ఎస్సీకాలనీలో కొడాలి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లగా ఆయన ఒక్కడే డాబా పైన రాత్రి నిద్రిస్తున్నాడు. ఆ సమయంలో వంటగదిలో ఒక్క సారిగా పెద్ద శబ్దంతో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ఘటనలో ఇంటి గోడలు కూలిపోయాయి. ఇంటిలోపల వస్తువులు ధ్వంసమై పెద్దయెత్తున నష్టం వాటిల్లింది. ఆసమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం

వంటగ్యాస్ పేలి ఇల్లు ధ్వంసమై నష్టపోయిన కొడాలి నాగేంద్రబాబు కుటుంబాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా సోమవారం పరామర్శించి, రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగేంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.



గ్యాస్ సిలిండర్ పేలి ధ్వంసమైన ఇల్లు

6న కూచిపూడిలో యోగాంధ్ర

కూచిపూడి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పెదపూడి జిమ్ ప్రాంగణం (కూచిపూడి)లో ఈ నెల 6న నిర్వహించే యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉయ్యూరు ఆర్డీవో బిఎస్.హెలా షారోన్ పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో సోమవారం సాయంత్రం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పర్యాటక కేంద్రమైన కూచిపూడిలో యోగాంధ్ర -2025 విజయవంతం చేయాలన్నారు. నాట్యానికి నిలయమైన కూచిపూడిలో నిర్వహించే యోగాలో నాట్యానికి సంబంధించిన సింబాలిక్‌తో మానహారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పెదపూడిలోని జిమ్ ప్రాంగణాన్ని పరిశీలించి యోగా తరగతుల నిర్వహణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. నాట్య కళా పీఠంలో జరిగిన ఈ సమావేశంలో కళాపీఠం ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, తహసీల్దార్ కె.మస్తాన్, ఎంపీడీవో జె.విమాదేవి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో బిఎస్.హెలా షారోన్

నిరుపయోగంగా ఎస్సీ బాలుర హాస్టల్

గుడివాడ రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): మోటూరు ఉన్నత పాఠశాల పక్కన ఉన్న బాలుర హాస్టల్ విద్యార్థులు లేకపోవటం వల్ల ఖాళీగా దర్శనమిస్తోంది. గతంలో వంద మందికిపైగా విద్యార్థులు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటూ ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉండేవారు. వీరు కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి, మోటూరు, పర్నాస తదితర గ్రామాల నుంచి వచ్చి చదువుకునే వారు. ప్రస్తుత పరిస్థితుల్లో మోటూరు హాస్టల్‌కు రాకపోవటం వల్ల విద్యార్థులు లేక ఖాళీగా ఉంది. పని చేసే సిబ్బంది కూడా వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. మోటూరు హాస్టల్ ప్రస్తుతం తాళం వేసి దర్శనమిస్తుంది. అధికారులు స్పందించి హాస్టల్‌ను వేరే ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చుట్టూ ప్రహరీ, చక్కటి మొక్కలతో మోటూరు హాస్టల్ బాగుంటుంది. గత రెండేళ్ల నుంచి విద్యార్థులు లేకపోవటం వల్ల కిటికీలు, తలుపులు తుప్పు పట్టి గోడలు చెమ్మలిచ్చి పాడైపోతున్నాయి. అధికారులు స్పందించి ఈ భవనాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



విద్యార్థులు లేక ఖాళీగా ఉన్న భవనం

డ్రెయినేజీ పనుల పరిశీలన

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : గత నెలలో వచ్చిన వర్షంతో ధనియాలపేట కొత్త కాలనీలో కచ్చా డ్రెయిన్ లేకపోవడంతో నీరు ఇళ్లలోకి వెళుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకురావడంతో సమస్య పరిష్కారమైందని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ధనియాలపేటలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ ఆదేశాలతో టాప్‌కాట్ మిషన్ పంపించి కచ్చా డ్రెయిన్‌లను ఏర్పాటు చేశారు.

మంచినీటి సరఫరాలో అంతరాయం

గుడివాడ : గుడివాడ పురపాలక సంఘం హెడ్ వాటర్ వర్క్స్ నుంచి తాలుకా ట్యాంక్‌కు వచ్చు పంపింగ్ మెయిన్ లైనుకు లీకు మరమ్మతులు పూర్తి కానందున 3వ తేదీ మంగళవారం సైతం పట్టణంలోని ఏలూరురోడ్డు, ఆర్‌డీవో బంగ్లా, క్లబ్ రోడ్డు, వేంకటేశ్వరస్వామి గుడిరోడ్డు, రజకుల వీధి, నీలామహల్ వీధి, శ్రీరామపురం ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

పాముకాటుకు గురై ఒకరి మృతి

పెదపారుపూడి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో పాముకాటుకు గురై మృతి చెందిన పఠాన్ హకీం భౌతిక కాయానికి స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు రమేష్ చౌదరి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సుబ్బయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

బ్లాక్-1 కాంగ్రెస్ నూతన అధ్యక్షుడి ఎన్నిక

పామర్రు : పామర్రు బ్లాక్-1 కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మత్తే వడ్డీకాసులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు హనుమన్ జంక్షన్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నేత గోల్లు కృష్ణ వడ్డీకాసులకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వడ్డీకాసులు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి పదవీ రావడం కోసం కృషిచేసిన నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మొవ్వా మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివరావు, ధనేకుల మురళి తదితరులు పాల్గొన్నారు.



మత్తే వడ్డీకాసులు

గుడ్లవల్లేరు మాజీ ఎంపీపీ మృతి

గుడ్లవల్లేరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు మాజీ ఎంపీపీ కోగంటి ధనుంజయ్(61) సోమవారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. గుడ్లవల్లేరు మండలం కుచికాయిలపూడి గ్రామానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కోగంటి ధనుంజయ్. 2001- 2006 వరకూ గుడ్లవల్లేరు మండల ఎంపీపీగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఆయన కాంగ్రెస్ నుంచి సేరికల్వపూడి ఎంపీటీసీ సభ్యుడిగా గెలుపొందాడు. కాంగ్రెస్‌కు మెజారిటీ ఎంపీటీసీలు రావడంతో ధనుంజయ్ గుడ్లవల్లేరు మండలానికి ఐదో ఎంపీపీ అయ్యారు. ఆయన ఎంపీపీగా ఉండగా మండల అభివృద్ధికి కృషి చేశారు. మండల పరిషత్ నూతన భవనాన్ని మంత్రి పిన్నమనేని సహకారంతో ఆయన హయాంలోనే నిర్మింపచేసి అనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభింపజేశారు. కాగా 2021 లో నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఆయన సతీమణి కోగంటి రమాదేవి సర్పంచ్‌గా ఎన్నికై బాధ్యతులు నిర్వహిస్తున్నారు. ధనుంజయ్‌కు ఇరువురు మగపిల్లలు. ధనుంజయ్ మృతి పట్ల మండలంలో పలువురు విచారం వ్యక్తం చేశారు.



కోగంటి ధనుంజయ్

ట్రాన్స్‌ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. దీంతో స్థానికులు సమాచారంతో అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటల వ్యాపించకుండా అదుపు చేసి ప్రమాదం తీవ్రస్థాయిని నియంత్రించారు. ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న రావి చెట్టు ఎండిన ఆకులు రాలి, ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మపై పడ్డాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చిన స్పార్క్‌తో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన యోగాంధ్ర-2025లో పాల్గొనేందుకు అగ్నిమాపక శాఖ సిబ్బంది రావడం, వెంటనే సమాచారం అందుకోవడం, అగ్నిప్రమాదాన్ని నియంత్రించడం చకచకగా జరిగిపోయాయి.



ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బెయిలీ వంతెనకు మరమ్మతులు



బెయిలీ బ్రిడ్జికి మరమ్మతులు చేస్తున్న కార్మికులు

కూచిపూడి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కాజ గ్రామంలో ఐనంపూడి డ్రెయిన్‌పై 15 సంవత్సరాల క్రితం నిర్మించిన బెయిలీ బ్రిడ్జి ప్లాట్‌ఫామ్ రేకులు ఊడిపోయి స్తంభాలు దెబ్బతినటంతో ఎట్టకేలకు అధికారులు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. దీనిపై పలువురు గ్రామస్థులతోపాటు సీపీఎం మొవ్వ మండల పార్టీ అభ్యంతరం తెలియజేస్తూ మరమ్మతుల వల్ల ఏలాంటి ఉపయోగం లేదన్నారు. శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈప్రాంత ప్రజల అవసరాల దృష్ట్యా శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

ఏడాది పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదు

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఒక్క హామిని కూడా అమలు చేయలేదని, ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఖండిస్తూ ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని స్వగృహంలో వెన్నుపోటు దినం గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్‌జీవోస్ హోం వద్దకు పార్టీ శ్రేణులు తరలిరావాలని, తరువాత ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాన్‌విక్టర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాసిం, నందివాడ ఎంపీపీ ఆదాం, నాయకులు శశిభూషణ్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) :స్థానిక పంచవటి కాలనీకి చెందిన పడాల దుర్గారావు దంపతులు టీ తాగి ఇంటికి వెళుతుండగా ఏపీ 16టీఎఫ్ 3486 నంబరు గల లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో సంఘటనా స్థలంలోనే దుర్గరావు(41) మృతి చెందాడు. భార్య కళ్ల ఎదుటే భర్త మృతి చెందడంతో ఆమె కన్నీరు మున్నీరయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు టూటౌన్ ఎస్సై వి.జాస్మిన్ తెలిపారు.

బస్సు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

గుడివాడ : దూళ్లవానిగూడేనికి చెందిన మన్యం కిషోర్ గుడివాడలో పని ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతున్నాడు. ఈ క్రమంలో ఏపీ 16జడ్ 0064 నెంబరుగల ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొట్టింది. చికిత్స నిమిత్తం కిషోర్‌ను స్థానిక ప్రాంతీయ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు టూటౌన్ ఏఎస్సై ఈదా జయబాబు తెలిపారు.

మూడు రోజులపాటు విద్యుత్‌కు అంతరాయం

గుడివాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 3వ తేదీ నుంచి 5వతేదీ వరకు పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల నిమిత్తం పెద్దకాలువ సెంటర్ నుంచి పామర్రురోడ్డులో గల ఇండియన్ పెట్రోల్ బంకు వరకు మూడు రోజులపాటు ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.బి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ పనులు ప్రారంభం

గుడ్లవల్లేరు : ఈ ఏడాది ప్రకృతి ముందుగానే పులకించి చిలికించిన వర్షాల కారణంగా గుడ్లవల్లేరులో కొందరు రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు . చేలు దుక్కి దున్నుడు వంటి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం గుడ్లవల్లేరులో వేములపల్లి రవికాంత్, వేములపల్లి తేజ, చాపరాల సుధాకర్‌లు భూమి పూజలు నిర్వహించి ఆకుమళ్లలో వరి విత్తనాలు చల్లి వ్యవసాయ పనులను ఆరంభించారు. రుతుపవనాలు ముందుగానే రావడంతో ప్రకృతిని నమ్ముకుని వీరు వ్యవసాయం మొదలుపెట్టారు.

గడ్డివాము దగ్ధం

పమిడిముక్కల: కపిలేశ్వరపురంలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించి ఏ. సాయి బాబుకు చెందిన ఎకరంన్నర వరిగడ్డివాము కాలిపోయింది. స్థానికుల సమాచారం మేర ఉయ్యూరు అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ప్రమాదంలో సుమారు రూ. 30వేల నష్టం వాటిల్లి ఉంటుందని, ప్రమాదానికి కారణం తెలవలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

వికసిత కృషి సంకల్ప అభియాన్ నేడు

పమిడిముక్కల : రైతాంగానికి సాగులో సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వం అమల్జేయు పథకాలు, శాస్త్రవేత్తల ద్వారా అందించే విధంగా మంగళవారం తాడంకి చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కేవీకే సమన్వయ కర్త డి.సుధారాణి తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు ముందుగా చేపట్టాల్సిన పనులు, మట్టినమూనా పరీక్షలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, డ్రోన్స్ వినియోగం, వ్యవసాయం అనుబంధ రంగాలకు సంభందించిన అంశాలను రైతులతో చర్చించనున్నారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

వ్యాసరచన పోటీలు

పెదపారుపూడి: వేసవి శిక్షణా తరగతులలో భాగంగా సోమవారం పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన కార్యక్రమంలో ఆద్యంతమూ స్ఫూర్తివంతమైన వాతావరణంలో జరిగింది. గ్రంథాలయాధికారిణి ఎం.వి.ఎస్.లక్ష్మీ ఏర్పాట్లు పర్యవేక్షించారు.